# టైమ్స్ ఆఫ్ వార్త

తెలుగు దినపత్రిక

ఎడిటర్ : మంజాల దాసు

తెలంగాణ సోమవారం, 13 - అక్టోబర్ - 2025 సంపుటి : 16 సంచిక : 74 పేజీలు 08 వెల : 6/-

## రిజర్వేషన్ల సాధనకు బీసీ జేఏసీ

- రాష్ట్రంలో ఏకమైన బీసీ సంఘాలు జేఏసీ చైర్మన్‌గా ఆర్.కృష్ణయ్య
- వర్కింగ్ చైర్మన్‌గా జాజుల శ్రీనివాస్ గౌడ్.. 18న రాష్ట్ర బంద్‌కు పిలుపు

**టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :**
రిజర్వేషన్ల సాధన కోసం బీసీ సంఘాలు ఏకమయ్యాయి. బీసీ రిజర్వేషన్ల ఉద్యమాన్ని ఉధృతం చేసేందుకు 'బీసీ ఐక్య కార్యాచరణ కమిటీ (బీసీ జేఏసీ) ఆవిర్భవించింది. ఆదివారమిక్కడి ఓ హోటల్‌లో జరిగిన సమావేశంలో బీసీ-జేఏసీని ఏర్పాటు చేశారు. జేఏసీ చైర్మన్‌గా ఆర్.కృష్ణయ్య, వర్కింగ్ చైర్మన్‌గా జాజుల శ్రీనివాస్ గౌడ్, వైస్ చైర్మన్‌గా వీజీఆర్ నారగోని, కో చైర్మన్లుగా రాజారాంయాదవ్, దాసు సురేష్, సమన్వయకర్తగా గుజ్జ కృష్ణను ఎన్నుకున్నారు. బీసీ రిజర్వేషన్లపై హైకోర్టు స్టే ఇవ్వడాన్ని నిరసిస్తూ బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్‌గౌడ్ ఈ నెల 13న జాతీయ రహదారుల దిగ్బంధానికి పిలుపునివ్వగా.. ఆర్.కృష్ణయ్య ఈ నెల 14న రాష్ట్ర బంద్‌కు పిలుపునిచ్చిన సంగతి తెలిసిందే. ఈ రెండు కార్యక్రమాలను వాయిదా వేసి, 18న రాష్ట్ర బంద్‌ను చేపట్టాలని నిర్ణయించారు. కృష్ణయ్య మాట్లాడుతూ 42 శాతం రిజర్వేషన్లపై స్టే విధించడం ద్వారా రాష్ట్రంలోని బీసీలకు హైకోర్టు అన్యాయం చేసిందన్నారు. ఈ అన్యాయాన్ని నిరసిస్తూ బీసీలంతా రాజకీయ పార్టీలకతీతంగా ఏకమై పోరాడితేనే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దిగివస్తాయని చెప్పారు. బీసీ రిజర్వేషన్ల ఉద్యమాన్ని భవిష్యత్తులో చట్టసభల్లో బీసీలకు రిజర్వేషన్లు సాధించేదాకా కొనసాగించాలని పిలుపునిచ్చారు.



## పేదల పట్ల గొప్ప మనస్సు ఉన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

5లో..

## ఎస్సారెస్పీ-2కు మాజీమంత్రి దామోదర్‌రెడ్డి పేరు

- 24 గంటల్లోగా జీవో జారీ చేస్తాం
- గోదావరి జలాల కోసం శ్రమించిన దామన్న : ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి
- తుంగతుర్తిలో రాంరెడ్డి దామోదర్‌రెడ్డి సంతాప సభ
- పాల్గొన్న మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు

**టైమ్స్ అఫ్ వార్త - సూర్యాపేట జిల్లా ప్రతినిధి (పోతరాజు వెంకన్న)**



ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ఫ్లోరైడ్ సమస్యను నివారించేందుకు గోదావరి జలాలను తీసుకువచ్చిన ఘనత మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్‌రెడ్డిదేనని సీఎం రేవంత్‌రెడ్డి ప్రశంసించారు. దామోదర్‌రెడ్డి సేవలను స్మరించేందుకు శ్రీరాం సాగర్ రెండో దశ కాలువకు ఆయన పేరును పెట్టనున్నట్లు ప్రకటించారు. ఈ మేరకు 24 గంటల్లో జీవో జారీ చేయాలని అధికారులను ఆదేశించారు. ఆదివారం తుంగతుర్తిలో జరిగిన దామోదర్‌రెడ్డి సంస్మరణ సభలో సీఎం పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు. దామన్న ప్రజాసేవలో ఆదర్శంగా నిలిచారని, ఆస్తులన్నీ అమ్మి ప్రజల సేవలో జీవితాన్ని అంకితం చేశారని ఆయన గుర్తుచేశారు. "తెలుగు రాష్ట్రాల్లో 'టైగర్ దామన్న' అని వినగానే అందరికీ గుర్తొచ్చే పేరు" అని సీఎం అభివర్ణించారు. గాంధీ కుటుంబం ఎల్లప్పుడూ దామన్న కుటుంబానికి అండగా ఉంటుందని తెలిపారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ "కాంగ్రెస్ అంటేనే నేను... నేను అంటేనే కాంగ్రెస్ అని నిలదొక్కుకున్న నాయకుడు దామన్న" అని అన్నారు. మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, మాజీ ఎంపీ వి.హనుమంతరావు తదితరులు దామన్న సేవలను స్మరించారు. సభలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, డిప్యూటీ స్పీకర్ రామచందర్‌నాయక్, మాజీ మంత్రి కుందూరు జానారెడ్డి, ఎమ్మెల్యేలు మట్టా నాగమయి, సామేలు, రాజగోపాల్‌రెడ్డి, ఉత్తమ్ పద్మావతి, వేముల వీరేశం, ఎమ్మెల్సీలు అద్దంకి దయాకర్, నెల్లికంటి సత్యం, ఎంపీ రఘువీర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అవమానాలపై చర్చకు సిద్ధం

**మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్**



**టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :**
కాంగ్రెస్ పార్టీలో మంత్రుల మధ్య నెల కొన్న వివాదం ఓ పట్టాన విడిచేటట్టు లేదు. వివాదం సమసిపోయిందని ప్రకటించినా మళ్లీ ఒకరిపై ఒక రు బహిరంగ వ్యాఖ్యలు చేసుకుంటూనే ఉన్నారు. తాజాగా మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ వివాదం సమసిపోయిందంటూనే వివేక్‌పై మండిపడ్డారు. ఎవరు ఎవరిని అవమానిస్తున్నారో చర్చకు సిద్ధమని ఫైర్ అయ్యా రు. కులం ఆధారంగా తనపై కుట్రలు, విమర్శలు చేస్తున్నారని, చేయిస్తున్నారని మంత్రి వివేక్ వెంకటస్వామి వ్యాఖ్యలు చేసిన విష యం తెలిసిందే. మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌ను రెచ్చగొట్టి తనపై విమర్శలు చేస్తున్నారని, మంత్రి లక్ష్మణ్ నాపై ఎందుకు విమర్శలు చేస్తున్నారో తెలియట్లేదు, సభలు, సమావేశాలు జరిగే సమయంలో ఆయన వచ్చినప్పుడు నేను వెళ్లిపోతున్నాననేది తప్పని, లక్ష్మణ్‌ను రాజకీయంగా ప్రోత్సహించింది మా నాన్నే, ఆ విషయాన్ని అడ్లూరి మర్చిపోయారని వివేక్ చేసిన వ్యాఖ్యలు జూబ్లీహిల్స్లో కాంగ్రెస్ గెలిస్తే వ్యక్తిగతంగా నాకు మంచి పేరు వస్తుందనే ఈ కుట్ర చేస్తున్నారని ఆయన మండిపడడంపై అడ్లూరి స్పందించారు. ఆదివారం సాయంత్రం ఆయన ఓ మీడియా ఛానల్ ప్రతినిధితో మాట్లాడుతూ ముగిసిన వివాదాన్ని వివేక్ మళ్లీ తెరమీదకు తెస్తున్నారని, ఇక నేను ఏం మాట్లాడనని అన్నారు. వివేక్ అంశాన్ని అధిష్టానం చూసుకుంటుందని, వివేక్ వ్యాఖ్యలు ఆయన విజ్ఞతకే వదిలేస్తున్నానని అంటూనే వివేక్ కొడుకును ఎంపీగా గెలిపించింది ఎవరో ఆయనకు కూడా తెలుసని అన్నారు.

## యోగాతో మానసిక ప్రశాంతత సాధ్యం



6లో..

## ప్రజా ప్రభుత్వం పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లండి



**సమ్మక్క-సారలమ్మను దర్శించిన మంత్రి సీతక్క**

**మేడారం జాతర పనులపై సమీక్ష .. కాంగ్రెస్ కార్యకర్తలకు పిలుపు**

**ములుగు జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 12, టైమ్స్ ఆఫ్ వార్త :**
ములుగు జిల్లా తాడ్వాయి మండలంలోని శ్రీ సమ్మక్క-సారలమ్మ వనదేవతలను రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ-శిశు సంక్షేమ శాఖ మంత్రి డా. ధనసరి అనసూయ సీతక్క దర్శించుకున్నారు. అనంతరం మేడారం మహాజాతర ఏర్పాట్లను నిశితంగా పరిశీలించి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. తరువాత జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు పైడాకుల అశోక్ అధ్యక్షతన జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో మంత్రి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల సంక్షేమం, అభివృద్ధి పట్ల కట్టుబడి ఉందని చెప్పారు. "దేశంలో ఎక్కడా లేనివిధంగా తెలంగాణలో అభివృద్ధి, సంక్షేమ పథకాలు అమలవుతున్నాయి. పేదల జీవనోన్నతికి సన్న బియ్యం పథకం ఆదర్శం. ప్రతి మహిళను ఆర్థికంగా బలపరచడమే మా లక్ష్యం" అని అన్నారు.

## కాంగ్రెస్‌ను ఓడించండి : కేటీఆర్

**టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :**
జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని ఓడిస్తే ఆ పార్టీ అసెంబ్లీ ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను అమలు చేస్తుందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపునిచ్చారు. తెలంగాణ భవన్‌లో కేటీఆర్ సమక్షంలో షేక్‌పేట్ డివిజన్‌కు చెందిన బీజేపీ సీనియర్ నాయకులు చెర్క మహేశ్. తన అనుచరులతో గులాబీ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ ప్రజలకు కారు కావాలా? బుల్డోజర్ కావాలా? నిర్ణయించుకోవాలన్నారు. రెండేండ్లలో ఒక్క హామీని అమలు చేయని కాంగ్రెస్‌కు గుణపాఠం చెప్పాల్సిన అవసరముందని అభిప్రాయపడ్డారు. హైదరాబాద్ నగరం తిరిగి అభివృద్ధిలోకి రావాలంటే మళ్లీ కేసీఆర్ రావాలనీ, అది జూబ్లీహిల్స్ నుంచే మొదలు కావాలని ఆకాంక్షించారు. ఒక్క మంచి పని చేయని కాంగ్రెస్ సర్కార్ రూ. 2.30 లక్షల కోట్లు అప్పు మాత్రం చేసిందని చెప్పారు. నగరంలో పేదలకు ఇండ్లు లేకుండా బుల్డోజర్లతో కూల్చేస్తున్నారని విమర్శించారు. మోసం చేసే వారినే ప్రజలు నమ్ముతారని గతంలో సీఎం రేవంత్ రెడ్డి చెప్పారనీ, తెలిసి ప్రజలను మోసం చేసిన రేవంత్ రెడ్డి సర్కార్‌కు బుద్ధి చెప్పాలని సూచించారు.



since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
సోమవారం,
13-10-2025


## కొల్చారం రంగంపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం తనిఖీ

### వైద్య సేవలు ప్రజలకు సకాలంలో అందించాలి

### జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



టైమ్స్ ఆఫ్ వార్త - మెదక్ జిల్లా ప్రతినిధి.

నిర్దేశిత వైద్య సేవలు సకాలంలో ప్రజలకు అందించాలని కలెక్టర్ రాహుల్ రాజ్ వైద్యాధికారులను ఆదేశించారు. కొల్చారం మండలం రంగంపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ ఆదివారం ఉదయం ఆకస్మికంగాహోతనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఓపి రిజిస్టర్, సిబ్బంది హాజర పట్టిక ,మందుల స్టాక్ రిజిస్టర్ఆసుపత్రి పరిసరాలు పరిశీలించి వైద్యాధి కారులు సిబ్బందికి పలు సూచనలు చేశారు. సీజనల్ వ్యాధుల కేసులు, వాటికి సంబంధించిన మందులు అన్ని అందు బాటులో ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు.దవాఖానలో ఇబ్బందులు ఏమైనా ఉన్నాయా. సీజనల్ వ్యాధుల నియంత్రణ, పరిసరాల పరిశుభ్రత పై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, సబ్ సెంటర్ లో అవసరమైన మందులు అందుబాటులో ఉంచాలి సాధారణ ప్రసవాలను ప్రోత్సహించేలా అవసరమైన చర్యలు చేపట్టారన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవాల సంఖ్య పెరిగేలా చర్యలు తీసు కోవాలన్నారు. ఎల్లవేళలా వైద్యులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రజారోగ్య పరి రక్షణకు విశేష కృషి చేయాలని ఈ సందర్భంగా కలెక్టర్ సూచించారు.ఈ కార్యక్రమంలో వైద్య, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఉన్నత చదువులకు ఆస్ట్రేలియాకు బయలుదేరిన మధుసూదన్

### లక్ష్మీదేవిపల్లె మాజీ సర్పంచ్ దంపతుల కుమారుడికి శుభాకాంక్షలు



టైమ్స్ ఆఫ్ వార్త-బిక్కనూర్

బిక్కనూర్ మండలం లక్ష్మీదేవిపల్లె గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ కెంపుల రమేష్, మహేశ్వరి దంపతుల కుమారుడు మధుసూదన్ ఉన్నత విద్య కోసం ఆస్ట్రేలియాకు వెళ్తున్నారు. ఈ సందర్భంగా గ్రామంలోని వారి నివాసంలో మధుసూదన్‌ను పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో కామారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మద్ది చంద్రకాంత్‌రెడ్డి, శిశు రక్షణ హాస్పిటల్ ఎండీ డాక్టర్ విజయానంద్, మాజీ సర్పంచ్‌లు నరసింహారెడ్డి, కుమ్మరి చంద్రం, రాజయ్య, కుంటయ్య, స్థానిక నాయకులు పొందుర్తి రవీందర్‌రెడ్డి, తలమడ్ల కమలాకర్, శివాయిపల్లి విట్టల్, అలుక భూమయ్య, రాజు, తుడుం స్వామి తదితరులు పాల్గొన్నారు. మధుసూదన్ ఆస్ట్రేలియాలో మాస్టర్స్ డిగ్రీ పూర్తి చేసి గ్రామానికి గౌరవం తెచ్చేలా ముందుకు సాగాలని అందరూ ఆకాంక్షించారు.

## జర్నలిస్టు రోశయ్యను పరామర్శించిన పిడిఎస్యు జిల్లా ప్రధాన కార్యదర్శి బానోత్ దేవేందర్



టైమ్స్ ఆఫ్ వార్త - మహబూబాబాద్, జిల్లా ప్రతినిధి

వెన్నునొప్పి తీవ్రతతో బాధపడుతూ మహబూబాబాద్ జిల్లా ఏరియా ఆసుపత్రిలో ఆదివారం అడ్మిట్ అయి చికిత్స పొందుతున్న 6 న్యూస్ ఛానల్ మహబూబాబాద్ జిల్లా స్టాప్ విలేఖరి రోశయ్యను పిడియస్యు జిల్లా ప్రధాన కార్యదర్శి బానోత్ దేవేందర్ హాస్పిటల్ కి స్వయంగా వెళ్లి పరామర్శించారు.రోశయ్య ఆరోగ్య స్థితి గురించి ఆసుపత్రి వైద్యులతో మాట్లాడి ఆయనకు అందిస్తున్న చికిత్సపై వివరాలు తెలుసుకున్నారు. దేవేందర్ మాట్లాడుతూ "రోశయ్య ఎల్లప్పుడూ ప్రజా సమస్యల పట్ల కట్టుబాటుగా వ్యవహరించే నిజాయితీ గల పాత్రికేయుడు. ఆయన ఆరోగ్యవంతంగా తిరిగి ప్రజల మధ్యకు రావాలి"అని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా రోశయ్య కుటుంబ సభ్యులతో మాట్లాడుతూ మీరు ధైర్యంగా ఉండాలని అన్నగారు త్వరగా కోలుకుంటారన్నారు. దేవేందర్ ఆయన చేతుల మీదుగా పండ్లు, ఆరోగ్యవర్ధక పానకాలు, అందజేశారు.ప్రతీ బాధలో ప్రజలతోనే ఉండే ఈ నాయకుడు నిజమైన మనుష్యుడి ప్రతిరూపం" అని పలువురు అభిప్రాయపడ్డారు. వారితోపాటు తెలంగాణ ఉద్యమకారుడు పేర్ల గణేష్, జర్నలిస్టు కమటం నాగేశ్వరావు, ప్రవీణ్, ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు మిరియాల శ్రీనివాస్, తదితరులు పరామర్శించారు.

## అమ్మకు అశ్రునివాళి



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి టైమ్స్ ఆఫ్ వార్త

టియుడబ్ల్యూజే రాష్ట్ర ఉపాధ్యక్షుడు గాడిపల్లి మధు, మహబూబాబాద్ జిల్లా ప్రధానకార్యదర్శి గాడిపల్లి శ్రీహరి, మహబూబాబాద్ టివి9 రిపోర్టర్ గాడిపల్లి యాదగిరి,టివి5 రిపోర్టర్ గాడిపల్లి శేఖర్ ల అమ్మగారు గాడిపల్లి దేవకమ్మ గారు మృతిచెందారు..విషయం తెలుసుకున్న కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు రమణ,రాష్ట్ర ఉపాధ్యక్షులు ఉషాగొని వెంకట నర్సయ్య,రాష్ట్ర గౌరవ సలహాదారులు గుణగంటి మోహన్,రాష్ట్ర సోషల్ మీడియా కన్వీనర్ సురుగు రాజేష్ వెళ్లి శ్రద్ధాంజలి ఘటించి నివాళర్పించారు.

## వైద్య ఆరోగ్య ఉద్యోగుల సమస్యలు పరిష్కరించకుంటే ఉద్యమం తప్పదు

### భూపాల్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు

టైమ్స్ ఆఫ్ వార్త-కామారెడ్డి/బిక్కనూర్




తెలంగాణ యునైటెడ్ మెడికల్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ కామారెడ్డి జిల్లా మహాసభ పట్టణంలో జరిగింది ఈ మహా సభకు ముఖ్యఅతిథిగా యూనియన్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు భూపాల్ హాజరయ్యారు.సిఐటియు జిల్లా కార్యదర్శి చంద్ర శేఖర్, అధ్యక్షతన జరిగిన ఈ మహాసభకు జిల్లాలోని ఏఎన్ఎంలు, ఫార్మసిస్టులు, ల్యాబ్టెక్నిషన్ లు ఆరోగ్య మిత్రాలు, 104 ఎంప్లాయిస్ హాజరయ్యారు. 31 మంది తో జిల్లా కమిటీ వేశారు. గౌరవ అధ్యక్షులుగా చంద్రశేఖర్ సిఐటియు, యూనియన్ జిల్లా అధ్యక్షురాలు శ్రీమతి జ్యోత్స్నదేవి, జిల్లా కార్య దర్శి అల్లాఉద్దీన్, లతో పాటు 11 మంది ఆఫీస్ బేరర్స్ ఎన్నిక అయ్యారు.ఈ సందర్భంగా రాష్ట్ర గౌరవ అధ్యక్షులు భూపాల్ మాట్లాడుతూ మెడికల్ డిపార్ట్మెంట్లోని కాంట్రాక్టర్ సోర్సింగ్ ఎంప్లాయిస్ అందరికి వేతనాలు పెంచాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలోని ఏఎన్ఎంల పని భారం తగ్గించాలని, 1930 ఏ ఎన్ ఎం పోస్టులు , 2300 నర్సింగ్ ఆఫీసర్స్, 1284 ఎల్ టి, 735 ఫార్మసిస్ట్ పోస్టులు వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం కాంట్రాక్టు ఉద్యోగుల క్రమ బద్ధీకరణ కోసం చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. సమాన పనికి సమాన వేతనాలు చెల్లించాలని కోరారు. ఉద్యోగుల సమస్యలను పరిష్కరించడం లో ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు.ఆరోగ్య శ్రీ మిత్రల వేతనాలు పెంచాలని డిమాండ్ చేశారు. 104 ఉద్యోగులందరికీ జీతాలు ఇవ్వాలని, స్వంతజిల్లాలో నియమించాలని కోరారు. కామారెడ్డి జిల్లాలోని ఔట్ సోర్సింగ్ ఏ ఎన్ ఎం,ఫార్మసిస్ట్ లను కాంట్రాక్టు పద్ధతిలో మార్చాలని కోరారు.గవర్నమెంట జనరల్ హాస్పి టల్ లో 8 మంది డిఈఓ లను తొలగించడం అన్యాయం అన్నారు.వెంటనే విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేస్తూ ఉద్యమం చేస్తామన్నారు. వచ్చే నెల నవంబర్ 9 న రాష్ట్ర మహా సభ సంగారెడ్డిలో ఉంటుందని ఉద్యోగు లందరూ జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్య క్రమం లో సిఐటియు నాయకులు కొల్లాపురం బాబు జోత్స్న, సావిత్రి,అల్లాఉద్దీన్,స్వామి,గంగాధర్,అన్నపూర్ణ, కవిత, సుజాత ,కళ్యాణి అమీనుద్దీన్ ,వీరేష్, ప్రభాకర్ దేవలక్ష్మి ,వాణి ,సుశీల, శోభ సంగీత, మాధవి ,రాజమణి ,రాధిక సునీత ,బాలమణి, ప్రవీణ శ్రీలత,ఇమ్రాన్,రాథోడ్ నాయక్ ,శ్రీనివాస్, మల్లికార్జున్,శ్రీనివాస్ డిఇఓ పాల్గొన్నారు.

## కామారెడ్డి జిల్లాలో సమాచార హక్కు చట్టం

### 2005 20 వార్షిక వారోత్సవాలు ఘనంగా నిర్వహించిన రాష్ట్ర డైరెక్టర్ సలీం...

టైమ్స్ ఆఫ్ వార్త-కామారెడ్డి/బిక్కనూర్




సమాచార హక్కు చట్టం 2005 ఇది ఒక వజ్రాయుధం ఈ చట్టం 12 అక్టోబర్ 2005న భారత పార్లమెంట్లో అమలైంది అంటే 20 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా అక్టోబర్ 3 2025 నుండి 12 అక్టోబర్ 2025 వరకు వివిధ జిల్లాలో, ఆయా మండల కేంద్రాలలో, గ్రామాలలో, తండాలలో ఘనంగా నిర్వహించడం జరిగిందని రాష్ట్ర డైరెక్టర్ ఎంఏ, సలీం తెలియజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి రోజుల్లో ప్రతి పౌరుడు చట్టాల గురించి తెలుసుకోవాలని అవసరం ఉన్నది అన్నారు. భారత రాజ్యాంగ ప్రాథమిక హక్కులలో సమాచార హక్కు చట్టం కూడా ముఖ్యమైన చట్టమని తెలియజేస్తూ ప్రతి మహిళ, ప్రతి పౌరుడు ఈ చట్టం గురించి అవగాహన కలిగి ఉండాలని తెలియజేశారు. ఈ సందర్భంగా కామారెడ్డి జిల్లాలో ఈరోజు 20 వార్షిక వారోత్సవాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కేక్ కోసి రాష్ట్ర డైరెక్టర్ సలీంకు తినిపించి, యాక్టివిస్టులు,,ప్రతినిధులు ఒకరిని ఒకరు శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు.ఇట్టి కార్యక్రమంలో కామారెడ్డి జిల్లా అధ్యక్షులు శివపూజ లింబయ్య, ఉపాధ్యక్షులు ఎంవి భాస్కర్ ,మహిళా అధ్యక్షురాలు న్యాయవాది ఏజిపి షబానా బేగం ,మహిళ కార్యదర్శి షర్ట్ ఇట్టి కార్యక్రమంలో తెలంగాణ జోనల అధ్యక్షులు ప్రదీప్ కుమార్, కామారెడ్డి జిల్లా అధ్యక్షులు శివపూజ లింబయ్య, ఉపాధ్యక్షులు ఎంవి భాస్కర్, మహిళా అధ్యక్షురాలు న్యాయవాది ఏజిపి షబానా బేగం, మహిళ కార్యదర్శి సట్ల జమున, ప్రతినిధులు కామారెడ్డి జిల్లా సలహాదారులు రాజేశ్వర్, అన్వర్ గౌరీ,పంతులు రవి, సయ్యద్ తాహెర్,రాజంపేట మండల అధ్యక్షులు వడ్ల అశోక్, మహిళా కార్యదర్శిలు ఫరీదా బేగం, భాగ్యలక్ష్మి, శ్రీనివాసరాజు, డైరీ లింగం తదితరులు పాల్గొని సహచట%శీ%2005-వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు

## ఎడపల్లి మండలంలో ఘనంగా బోనాల పండుగ..

### మొక్కులు తీర్చుకున్న భక్తులు...



టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

ఎడపల్లి మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లో ఆదివారం బోనాల పండుగను గ్రామ ప్రజలు అత్యంత భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు.ఠాణాకలాన్, ధర్మారం, జంలం, అంబం, మంగళ్పహాడ్ తదితర గ్రామాల్లో భక్తులు గ్రామ దేవతలకు అత్యంత నియమనిష్ఠలతో బోనాలు సమర్పించి తమమొక్కులు తీర్చుకున్నారు.పండుగ సందర్భంగా గ్రామస్థులు ఉదయమే డప్పు వాయిద్యాలు, కోలాటాలు, పోతరాజుల విన్యాసాలతో ఊరేగింపుగా గ్రామ దేవతల ఆలయాల వద్దకు వెళ్లారు.పెద్ద సంఖ్యలో మహిళలు తలపై బోనాలు ఎత్తుకుని, భక్తి పారవశ్యంతో అమ్మవారిని దర్శించుకున్నారు. గ్రామంలోని ప్రతి ఇంటి నుంచి గ్రామ దేవతలకు బోనాలు సమర్పించారు.గ్రామపొలిమేరల్లో కొలువైన గ్రామ దేవతలకు బోనాలు సమర్పించిన అనంతరం, గ్రామ ప్రజలు తమ గ్రామాన్ని సుభిక్షంగా,పాడి పంటలతో కళకళలాడేలా ఉంచాలని,అంటువ్యాధులు దరిచేరకుండా కాపాడాలని అమ్మవారిని వేడుకున్నారు. ఈ సందర్భంగా పలు గ్రామాల్లో వడ్రంగులు కర్రతో తయారుచేసిన గ్రామ దేవతల విగ్రహాలను ఆలయం వద్ద ప్రతిష్టించి, ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ వేడుకల్లో ఆయాగ్రామాల గ్రామ పెద్దలు,మాజీ ప్రజాప్రతినిధులు పాల్గొని అమ్మవారి ఆశీస్సులు అందుకున్నారు.బోనాల పండుగ సందర్భంగా గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది.

## ఆర్యవైశ్యులు రాజకీయంగా ఎదగాలి



టైమ్స్ ఆఫ్ వార్త-బిక్కనూర్

ఆర్యవైశ్యులు రాజకీయంగా ఎదగాలని భిక్కనూర్ పట్టణ ఆర్యవైశ్య సంఘ అధ్యక్షుడు పురం రాజమౌళి అన్నారు.ఆదివారం ఆయనను పలువురు ఆర్యవైశ్యులు అభినందించారు.అనంతరం మాట్లాడుతూ జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో వైశ్యులు పోటీ చేయాలని సూచించారు రాజకీయంగా ముందుకు పోయే ఆర్యవైశ్యులకు తాను ఎల్లవేళలా అండగా ఉంటానని.ఈ సందర్భంగా హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో పలువురు ప్రతినిధులు పాల్గొన్నారు.


## గ్రామ పంచాయతీ కార్మికుల జిల్లా మహాసభలకు పిలుపు...



టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

గ్రామ పంచాయతీ కార్మికుల జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్,వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి జంగం గంగాధర్ కార్మికులకు విజ్ఞప్తి చేశారు.తమ డిమాండ్ల సాధన,భవిష్యత్ కార్యాచరణ కోసం ఈనెల 16వ తేదీన నిజామాబాదు నగరంలోని సంఘ కార్యాలయంలో 11వ మహాసభలు నిర్వహించడానికి నిర్ణయించినట్లు ఆయన తెలిపారు.ఈ సందర్భంగా గంగాధర్ మాట్లాడుతూ...ఈ సంఘం అనేక ఉద్యమాలకు నాంది పలికిందని గుర్తు చేశారు. గ్రామాలను సస్యశ్యామలంగా ఉంచడంలోనూ, ప్రజల ప్రాణాలకు హాని కలిగించే వ్యాధుల నుండి కాపాడటానికి ముందు వరసలో నిలబడి సైనికుల వలె కృషి చేస్తున్న కార్మికులను ఆయన కొనియాడారు. ఎందరో కార్మికులు తమ ప్రాణాలను పణంగా పెట్టి గ్రామాల అభివృద్ధిలో నిమగ్నమై ఉన్నారని వివరించారు.అయితే, గ్రామాల అభివృద్ధిలో నిరంతరం తమ శ్రమను, వయస్సును దారపోస్తున్న ఈ త్యాగాల కుటుంబాలకు ప్రభుత్వం కనీస గౌరవం, కనీస హక్కులు కల్పించడంలో విఫలమైందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.తమ హక్కులు నెరవేర్చు కోవడానికి సీఐటీయూ అనుబంధంగా కార్మికులు అనేక పోరాటాలు చేశారని, నాయకులు కృషి చేశారని ఆయన తెలిపారు.మహాసభలు విజయవంతం కావడానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని ఆయన కార్మికులకు పిలుపునిచ్చారు.

## పెగడపల్లిలో పోచమ్మ తల్లికి ప్రత్యేక పూజలు.



టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

బోధన్ మండలం పెగడపల్లి గ్రామంలో గ్రామ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో పోచమ్మ తల్లికి బోనాలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆదివారం గ్రామంలోని ప్రతి ఇంటి నుంచి బోనం తయారు చేసి తీసుకువచ్చి అమ్మవారికి నైవేద్యం సమర్పించారు. ఈ సందర్భంగా గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు మాట్లాడుతూ.. ప్రతి సంవత్సరం పంటలు ఇంటికి వచ్చే సమయంలో అమ్మవారికి బోనాలలు సమర్పించి మొక్కులు తీర్చుకుంటామని అన్నారు. ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారికి మొక్కులు చెల్లిస్తామన్నారు.గ్రామం సుభిక్షంగా ఉండాలని, పాడి పంటలు సమృద్ధిగా పండాలని కోరుకుంటూ మొక్కులు తీర్చుకుంటామన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు,గ్రామస్తులు,మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

since 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
సోమవారం,
13-10-2025


- 800ల ఏళ్ల చారిత్రక రామప్ప
- వందల ఏళ్ల మేడారం తల్లుల ఘన చరిత్ర మనది
- రాష్ట్రీయ సేవికా సమితి తెలంగాణ ప్రాంత సహ కార్యవాహిక జాయింట్ సెక్రటరీ భాస్కర్ లక్ష్మీ
- జంగాలపల్లిలో మహిళలతో విజయదశమి ఉత్సవం

# తల్లి చేతుల్లోనే దేశ భవిష్యత్తు..



ములుగు జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 12, టైమ్స్ అఫ్ వార్త : భారతీయ తత్వం తల్లితో ముడిపడి ఉందని, తల్లి చేతుల్లోనే దేశ భవిష్యత్తు నిర్మిత మవుతుందని రాష్ట్రీయ సేవికా సమితి ప్రాత సహ కార్య వాహిక పాలగుమ్మి భాస్కర్ లక్ష్మీ అన్నారు. ములుగు జిల్లాలో 800ల ఏళ్ల చారి త్రాత్మకమైన యునెస్కో గుర్తింపు పొందిన రామప్ప రామలింగేశ్వర స్వామి ఆలయం, ఆదివాసీ గిరిజనుల దైవం సమ్మక్క సారల మ్మలు పుట్టిన నేల అని కొనియాడారు. విజయ దశమి పర్వదినాన్ని పురస్కరించుకొని రాష్ట్రీయ సేవికా సమతి భూపాలపల్లి ములుగు జిల్లాల కార్యవాహిక వాంకుడోతు జ్యోతి ఆధ్వర్యం లో మండలంలోని జంగాలపల్లి బ్రాహ్మణి పాఠశాలలో జరిగిన కార్యక్రమానికి భాస్కర్ లక్ష్మీ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ప్రతీ రెండేళ్ల కోసారి జిల్లాలోని మేడారంలో జరిగే వనదేవతల మహాజాతర ఆధ్యాత్మిక చరిత్రలో విశిష్ఠ స్థానాన్ని పొందిందన్నారు. నాలుగు రోజులపాటు ఆధ్మాత్మిక శక్తి తరంగంలా పూజలు అందుకేనే అమ్మవార్లు భక్తుల కోర్కెలు తీర్చుతారన్నారు. భారతదేశానికి ప్రపంచ స్థాయి గుర్తింపు తీసుకువచ్చిన కాకతీయుల రామప్ప రామలింగేశ్వర స్వామి ఆలయం తెలంగాణకు గర్వకారణమన్నారు. అమ్మవార్లపై భక్తులు చూపించే విశ్వాసం సామూహిక చైతన్యం,సమానత్వానికి నిదర్శనమన్నారు. బాలికలు,మహిళలు విద్యతో ఎదగాలన్నారు. దేశ అభ్యున్నతికి విద్య,సేవ, సం స్కారం, సమానత్వం మూల సూత్రాలని స్పష్టం చేశారు. ప్రతీ ఒక్కరూ ఆత్మరక్షణ,ధర్మరక్షణ,దేశరక్షణలో ముందుండాలని, సమాజంలో మార్పు కోసం కృషి చేయాలన్నారు. 1936లో లక్ష్మీబాయి కేల్కర్ రాష్ట్రీయ సేవికా సమితిని ప్రారంభి ంచారని, 2036లో శతాబ్ది ఉత్సవాలు జరుపుకో బోతున్నామన్నారు. శివాజీ తల్లి జిజియా బాయి స్ఫూర్తిగా బాలల్లో ధైర్యం,దేశభక్తి నింపుతూ పెంచాలన్నారు. ఈ కార్యక్రమంలో 150మంది సేవికా సమితి సభ్యులతో పాలు, మహిళలు, ఆర్ఎస్ఎస్ స్వయం సేవకులు పాల్గొన్నారు.

## పద్మశాలి సంఘం నూతన అధ్యక్షులుగా యనగందుల అశోక్



టైమ్స్ ఆఫ్ వార్త సూర్యాపేట జిల్లా ప్రతినిధి(పోతరాజు వెంకన్న)

సూర్యాపేట జిల్లా తుంగతుర్తి మండలం గానుగుబండ గ్రామంలో పద్మశాలి సంఘం నూతన అధ్యక్షులుగా యనగందుల అశోక్ ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఉపాధ్యక్షుడిగా యనగందుల చిన్న అశోక్, ప్రధాన కార్యదర్శిగా యనగందల కమలాకర్ ని పద్మశాలి సంఘం ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో నూతన పద్మశాలి సంఘం అధ్యక్షులు యనగందుల అశోక్ మాట్లాడుతూ పద్మశాలి సంఘం డెవలప్మెంట్ కొరకు అందరిని కలుపుకొని తమ హక్కులకు పోరాడుతానని ఈ సందర్భంగా తెలుపుతూ జిల్లా సంఘం పిలుపుమేరకు అన్ని కార్యక్రమాలలో ముందుండి నడిపిస్తానని పద్మశాలి సంఘానికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్షులు కోటరాజు, పద్మశాలి సంఘం పెద్దలు, పద్మశాలి సంఘం కులస్తులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## బాణాసంచా విక్రయాలకు ముందస్తు అనుమతి తప్పనిసరి

### జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు.



టైమ్స్ ఆఫ్ వార్త - మెదక్ జిల్లా ప్రతినిధి.

దీపావళి పండుగ సందర్భంగా మెదక్ జిల్లా పరిధిలో తాత్కాలిక టపాకాయల దుకాణాలు నెలకొల్పదలచిన వ్యాపారులు తమ తమ సంబంధిత సబ్ డివిజనల్ పోలీస్ అధికారి కార్యాలయంలో ధరఖాస్తు చేసుకొని ముందస్తుగా అనుమతి పొందవలసిందిగా జిల్లా పోలీస్ అధికారి శ్రీ డీ.వి. శ్రీనివాసరావు, ఐ.పి.ఎస్ తెలిపారు. దీనికి సంబంధించిన ఇతర వివరాలు మరియు మార్గదర్శకాలు కోసం సంబంధిత సబ్ డివిజనల్ పోలీస్ అధికారిని సంప్రదించవలసిందిగా కోరారు. అనుమతి లేకుండా టపాకాయల దుకాణాలు నెలకొల్పిన వారు పట్ల ఎక్స్ప్లసివేస్ యాక్ట్ 1884 మరియు రూల్స్ 1933 (సవరణ 2008) ప్రకారం కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు. టపాకాయల దుకాణాదారులు తప్పక పాటించవలసిన నిబంధనలు :టపాకాయల దుకాణాలు ఖాళీ ప్రదేశాలలో మాత్రమే నెలకొల్పాలి. ఆ ప్రదేశానికి సర్టిఫికేట్ తప్పని సరిగా పొందాలి. ఒక క్లస్టర్లో 50 షాపులకు మించరాదు. జనసంచారం ఎక్కువగా ఉండే ప్రదేశాలలో, కళ్యాణ మండపాలు లేదా సమావేశ కేంద్రాలలో టపాకాయల షాపులు ఏర్పాటు చేయరాదు. తాత్కాలిక టపాకాయల షాపుల్లో అగ్నికి సంబంధించిన భద్రతా చర్యలు తప్పనిసరిగా తీసుకోవాలి. పూర్తి వివరాలతో కూడిన దరఖాస్తును సంబంధిత డీస్పీ కార్యాలయంలో సమర్పించాలి.

## ఏపి రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్‌గా సజ్జ అజయ్ నియామకం

### శుభాకాంక్షలు తెలిపిన కేపిహెచ్ బి టీడీపీ నాయకులు

టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్ గా సజ్జ అజయ్ నియమితులైన సందర్భముగా కూకట్ పల్లి నియోజకవర్గం కేపీహెచ్ బి కాలనీ 114 డివిజన్ టీడీపీ నాయకులు రమ్య గ్రౌండ్ వద్ద సజ్జ అజయ్ ని శాలువాతో సన్మానించి పూలమాలలు వేసి శుభాకాంక్షలు తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో కట్టా నరసింగరావు, తెలుగుదేశం పార్టీ నాయకులు షేక్ సత్తార్, వాసిరెడ్డి లక్ష్మీనారాయణ, యంపరాల సాంబశివరావు, కొల్లూరి శ్రీనివాస్, జాస్తి రమాదేవి, ముప్పాళ్ల సాంబశివరావు, కుర్రా గౌరీశంకర్, గుణుపూరి కామేశ్వరరావు, గోనెల దొరబాబు, వడ్లమూడి శ్రీనివాసరావు, బండారుపల్లి శ్రీనివాసరావు, పవన్, యశ్వంత్, తదితరులు పాల్గొన్నారు...



## క్రీడా రంగంలో సత్తా చాటిన కూకట్‌పల్లి బతుకమ్మకుంట స్కేటింగ్ రింక్





ప్రతి సారి మా పిల్లలు నేషనల్ కి సెలెక్ట్ కావడం ఆనందం గా ఉంది..
స్కేటింగ్ రింక్ కోచ్ బాషా



టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి

తెలంగాణ రోల్లర్ స్కేటింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సరూర్నగర్ స్టేడియంలో నిర్వహించిన స్కేటింగ్ క్రీడా పోటీలో కూకట్ పల్లి కి చెందిన బతుకమ్మ కుంట స్కేటింగ్ రింక్ కోచ్ బాషాకి చెందిన మాహబూబ్నగర్ స్టూడెంట్స్ విజయం సాధించారు. ఇందులో పద్దెనిమిది మంది స్టేట్ లెవెల్, ఐదు గురు నేషనల్ లెవెల్ కి సెలెక్ట్ కావడం జరిగింది. స్టేట్ లెవెల్ కాంపిటీషన్ లో బహుమతి సాధించిన వారిలో దేవాన్ష్ ఒక గోల్డ్, ఒక సిల్వర్, బ్రాహ్మిని మూడు సిల్వర్, అనిరుద్ ఒక గోల్డ్, ఒక సిల్వర్, సంన్విత రెండు గోల్డ్, ఒక సిల్వర్, ఇషిత రెండు బ్రోంజ్, ఒక సిల్వర్ తనిషి ఒక సిల్వర్ పతకాలు సాధించిన వారిలో ఉన్నారు. ఈ సందర్భంగా స్కేటింగ్ రింక్ కోచ్ కోచ్ బాషా మాట్లాడుతూ ప్రతి సారి 8 సంవత్రాలలోపు 8 నుండి 10 మంది బతుకమ్మకుంట స్కేటింగ్ రింక్ నుంచి నేషనల్ కి సెలెక్ట్ కావడం ఆనందం వ్యక్త పరిచారు...

## బోర్లం గ్రామ ఆలయాల అభివృద్ధి కమిటీ ఎన్నిక



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బాన్సువాడ మండలం బోర్లం గ్రామంలో ఆదివారం గ్రామ ఆలయాల అభివృద్ధి కమిటీనీ గ్రామ పెద్దల సమక్షం లో ఏర్పాటు చేయడం జరిగింది. అధ్యక్షుడుగా బసిరెడ్డి ప్రశాంత్ రెడ్డి, ఉపాధ్యక్షులు గా మన్నె విట్టల్, కార్యదర్శి గా కాపర్తి శివరాజులు, కోశాధికారి గా కర్ణం భాను ప్రసాద్, గౌరవ అధ్యక్షులు గా బసిరెడ్డి హనుమంత్ రెడ్డి నీ ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలోని ఆలయాల అభివృద్ధి కొరకు తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని పేర్కొన్నారు.

## మృతి చెందిన స్నేహితుడు కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత..

టైమ్స్ ఆఫ్ ప్రతినిధి - ఇబ్రహీంపట్నం



ఇబ్రహీంపట్నం మండలం పోల్కంపల్లి గ్రామంలో అకాల మరణం చెందిన స్నేహితుడు కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన తోటి స్నేహితులు.. వివరాలలోకి వెళితే.. రంగా రెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మండలం పోల్కంపల్లి గ్రామానికి చెందిన కంబాలపల్లి శ్రీనివాస్ ఇటీవలే అనారోగ్యంతో ఆకాల మరణం చెందారు. కాగా 10వ తరగతి 2007 బ్యాచ్ కు చెందిన శ్రీనివాస్ స్నేహితులు, ఉపాధ్యాయులు కలిసి ఆదివారం సాయంత్రం శ్రీనివాస్ కుటుంబానికి రూ.55000 వేలు అందజేశారు. ఈ సందర్భంగా స్నేహితులు మాట్లాడుతూ శ్రీనివాస్ కుటుంబానికి వారి పిల్లల చదువుకు భవిష్యత్తులో ఎల్లపుడు అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, 2007 బ్యాచ్ కు చెందిన విద్యార్థులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ నాయకులు ఎమ్.ఎస్ కుమార్‌కు ఆర్థిక సహాయం



టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి

కూకట్ పల్లి నియోజకవర్గం బాలనగర్ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఎమ్.ఎస్ కుమార్ పక్షవాతానికి గురై గత కొన్ని రోజులుగా అనారోగ్య సమస్యలతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు, కుటుంబ సభ్యులు స్థానిక బిజెపి నాయకులను సంప్రదించగా వారు బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు దృష్టికి విషయాన్ని తీసుకెళ్లారు, వడ్డేపల్లి రాజేశ్వరరావు, బాలనగర్ లోని ఎమ్. ఎస్ కుమార్ నివాసానికి వెళ్లి వారిని పరామర్శించారు, అనంతరం నాలుగు నెలల పాటు సరిపడే ఔషధాలకు (మందులకు) ఆర్థిక సహాయాన్ని రాజే శ్వరరావు కుటుంబ సభ్యులకు అందజేశారు, ఈ సందర్భంగా కుమార్ కుటుంబ సభ్యులు వారికి కృతజ్ఞతలు తెలియజేస్తూ వారు చేసిన మేలును మర్చిపోలేని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో బాలనగర్ డివిజన్ సీనియర్ నాయకులు దాసరి శంకర్ రెడ్డి, జి.రమేష్ ,డివిజన్ బిజెపి అధ్యక్షులు డాక్టర్ కిరణ్, బాలనగర్ కాంగ్రెస్ నాయకులు, పులి రామారావు,పాల్గొన్నారు.

## ఉపాధ్యాయురాలి ఆకస్మిక మరణం

ములుగు జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 12, టైమ్స్ అఫ్ వార్త

మండల కేంద్రంలోని బాలికల ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయురాలు బర్ల జయప్రద ఆదివారం ఉదయం ఆకస్మిక మరణం చెందారు. గత నాలుగు రోజులుగా జ్వరంతో బాధపడుతూ ప్లేట్ లెట్స్ తగ్గడంతో శుక్రవారం రోజున హైదరాబాద్ అపోలో ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ ఈరోజు ఉదయం మరణించారు. మండల విద్యాధికారి తాళ్ళపెల్లి ప్రభాకర్ ఈ రోజు అకాల మరణం చెందిన బర్ల జయప్రద, టీచర్ వెంకటాపూర్ పాఠశాల ప్రధానోపాధ్యా యురాలు మేడమ్ ఇంటికి చేరుకొని వారి భౌతిక కాయానికి పూలమాల వేసి వారి సార్ ని కలిసి ఎలా జరిగిందని తెలుసుకుని విచారం వ్యక్తం చేసి, సంతాపం తెలియజేయడమైనది. మేడమ్ చాలా ఆక్టివ్ గా ఉండేవారనీ, విధుల పట్ల నిబద్ధత కలిగి పని చేసేవారిని, పాఠశాల గూర్చి పిల్లల గూర్చి పదే పదే పరితపించేవారని గుర్తు చేసుకున్నారు. మేడమ్ పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని, వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో నల్లగుంట ఉ న్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు భాగ్యలక్ష్మి, సీనియర్ రిటైర్డ్ హెచ్ఎం వేల్పుగొండ రవీందర్ గారు, టిపాస్ సంఘం జిల్లా అధ్యక్షులు సల్లగొండ పద్మాకర్ రెడ్డి, ఎస్సీ ఎస్టీ సంఘం జిల్లా అధ్యక్షులు జనగాం బాబురావు, లక్ష్మీదేవిపేట ప్రాథమిక పాఠశాల ఎల్ ఎఫ్ ఎల్ హెచ్ ఎం సూత్రాల రవి, పాలంపేట ప్రాథమిక పాఠశాల హెచ్ఎం నల్లా రాజిరెడ్డి, పత్తిపల్లి ప్రాథమిక పాఠశాల హెచ్ఎం మధు, బూరుగుపేట ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పూర్ణిమ, వెంకటాపూర్ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు చెన్నకేశవ రావు, నల్లగుంట ఉ పాధ్యాయురాలు సంధ్యారాణి, గుంటూరుపల్లి ఉపాధ్యాయురాలు రజిత, ఎమ్ఐఎస్ కోఆర్డినేటర్ కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

## పోలియో రెండు చుక్కలతో పిల్లల జీవితాలలో వెలుగు..

### చిట్కుల్ లో పిల్లలకు పల్స్ పోలియో చుక్కలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించిన నీలం మధు ముదిరాజ్..పటాన్చెరుజి



టైమ్స్ ఆఫ్ వార్త ప్రతినిధి

భారతదేశ వ్యాప్తంగా నిర్వహిస్తున్న పల్స్ పోలియో కార్యక్రమాని ఆదివారం ఇస్నాపూర్ మున్సిపా లిటీ పరిధిలోని చిట్కుల్ ప్రభుత్వ హాస్పిటల్ ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ కంటెస్టెడ్ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్ హాజరై పిల్లలకు పోలియో చుక్కలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పుట్టిన పిల్లల నుంచి ఐదు సంవత్సరాల లోపు ఉన్న చిన్నారులకు అందరూ పోలియో చుక్కలు వేయించాలని ఆయన కోరారు. పోలియో లేని దేశంగా భారత దేశాని ఉంచడమే కాకుండా పిల్లల జీవితాలలో వెలుగులు నింపడమే ప్రభుత్వాల లక్ష్యం అని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు

## పాత వర్నిలో కాంగ్రెస్ కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనం

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



బాన్సువాడ నియోజకవర్గం వర్ని మండలం పాత వర్ని గ్రామంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు బీర్కూర్ మొగులయ్య అధ్యక్షతన ఆదివారం నాడు కాంగ్రెస్ పార్టీ నాయకుల కార్యకర్తలతో ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి విచ్చేసిన వర్ని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కులకర్ణి సురేష్ బాబా మాట్లాడుతూ అందరం కలిసికట్టుగా పని చేస్తూ రాబోయే పంచాయతీ ఎన్నికల్లో గ్రామంలో కాంగ్రెస్ జెండా ఎగరవేయాలని అన్నారు. సమక్షంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల నాయకుల ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేసుకోవడం జరిగింది. ఈ సమావేశంలో పోచారం శ్రీనివాస్ రెడ్డి, ఏనుగు రవీందర్ రెడ్డి వర్గాల కార్యకర్తలు నాయకులు రాబోయే స్థానిక ఎన్నికలలో కలిసికట్టుగా పనిచేసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించి గ్రామ అభివృద్ధి కోసం అందరూ పాటుపడాలని తీర్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, కుటుంబ సభ్యులు, తదితరులు, పాల్గొన్నారు.

since 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
సోమవారం,
13-10-2025



# సైబర్ మోసాల పట్ల జాగ్రత్తగా ఉండాలి

**జిల్లా ఎస్పీ డి.వి.శ్రీనివాసరావు.**

**టైమ్స్ ఆఫ్ వార్త - మెదక్ జిల్లా ప్రతినిధి.**

ప్రజలు సైబర్ నేరల విషయంలో మరింత జాగ్రత్తగా ఉండాలని జిల్లా పోలీస్ అధికారి డి.వి.శ్రీనివాసరావు,ఐపీఎస్ తెలియచేశారు.ఇటీవల జరుగుతున్న నేరలను ప్రస్తావిస్తూ, లోన్ యాప్ మోసాలు,జాబ్ ఫ్రాడ్స్, ఏపీకే ఫైల్స్ ద్వారా డేటా దొంగతనం,అలాగే బిట్‌కాయిన్ / క్రిప్టో కరెన్సీ ఇన్వెస్ట్‌మెంట్ మోసాలు ఎక్కువగా జరుగుతున్నాయని తెలిపారు.

**లోన్ యాప్ మోసాలు:**

తక్కువ వడ్డీతో వెంటనే లోన్ ఇస్తామని చెప్పి కొన్ని యాప్‌లు ప్రజల మొబైల్ ఫోన్‌లో వ్యక్తిగత సమాచారాన్ని సేకరించి తరువాత డబ్బులు వసూలు చేయడమే కాకుండా, ఫోటోలు, కాంటాక్ట్‌లు ఉపయోగించి బ్లాక్‌మెయిల్ చేస్తున్నారు. గూగుల్ ప్లే స్టోర్ లేదా అధికారిక వెబ్‌సైట్‌ల ద్వారా మాత్రమే యాప్‌లను డౌన్‌లోడ్ చేయాలని సూచించారు.

**జాబ్ ఫ్రాడ్స్:**

ఉద్యోగం ఇస్తామనే నెపంతో కొంతమంది మోసగాళ్లు సోషల్ మీడియా, వాట్సాప్, టెలిగ్రామ్ ద్వారా డబ్బులు అడిగి మోసం



చేస్తున్నారు.ఏ విధమైన ఫీజులు ముందుగా చెల్లించవద్దని, ప్రభుత్వ లేదా గుర్తింపు పొందిన సంస్థల అధికారిక వెబ్‌సైట్‌లలో మాత్రమే అప్లై చేయాలని ప్రజలకు సూచించారు.

**ఏపీకి ఫైల్స్ మోసం:**

తెలియని లింకుల ద్వారా ఏపీకి ఫైల్ ఇన్‌స్టాల్ చేయడం ద్వారా ఫోన్‌లోని ఫోటోలు, బ్యాంక్ వివరాలు, ఓటీపీ లు హ్యాకర్లకు చేరే ప్రమాదం ఉందని చెప్పారు. తెలియని వ్యక్తుల లింకులు క్లిక్ చేయవద్దని హెచ్చరించారు.

**బిట్‌కాయిన్ / క్రిప్టో మోసాలు:**

తక్కువ సమయంలో ఎక్కువ లాభాలు వస్తాయని చెప్పి అనధికారిక వెబ్‌సైట్‌లలో ఇన్వెస్ట్ చేయమని ఆకర్షించే మోసగాళ్లను నమ్మరాదని సూచించారు. ఇటువంటి ఇన్వెస్ట్‌మెంట్స్ చట్టబద్ధమైనవి కావని, ప్రజలు ఆర్థిక నష్టాలు చవిచూడకుండా జాగ్రత్తపడాలని తెలిపారు.సైబర్ మోసాలకు గురైనవారు వెంటనే సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్ 1930 నంబర్‌కి కాల్ చేయవచ్చు లేదా వెబ్‌సైట్‌లో ఫిర్యాదు చేయవచ్చు.
గోల్డెన్ అవర్స్ లో పిర్యాదు చేసినట్లయితే మీ డబ్బులను వేరే ఖాతాలోకి వెళ్లకుండా ఫ్రీజ్ చేయడానికి ఎక్కువ అవకాశం ఉంటుందని తెలిపారు.జిల్లా ఎస్పీ ప్రజలు సోషల్ మీడియా వాడకంలో జాగ్రత్తగా ఉండాలని,మెసేజ్‌లు, కాల్స్ నమ్మవద్దని తెలియని లింక్ లను క్లిక్ చేయవద్దు అని విజ్ఞప్తి చేశారు.

# బాన్సువాడ ఆర్టీసీ డిపో బీసీ సంఘం కమిటీ నూతన కార్యవర్గం ఎంపిక..



**టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:**

బాన్సువాడ డిపో శివశక్తి గణేష్ మండపం ప్రాంగణం వద్ద ఆదివారం నాడు బాన్సువాడ డిపో బిసి కమిటీ ఏర్పాటు చేయడం జరిగింది. బాన్సువాడ డిపో చైర్మన్ గోకన్ శంకర్ గౌడ్, బిసి డిపో అధ్యక్షులు గోలి లక్ష్మణ్,బిసి డిపో కార్యదర్శి తులసి రామ్ మారుతి, న్యాయ సలహాదారులు బసంత్,జి శంకర్ గౌడ్,ఏ డి సి,పి.శంకర్,ఏ డి సి, ముఖ్య సలహాదారులు కే. గిరిధర్ కే. మల్లయ్య,యు. సాయిలు,జి. రవీందర్ గౌడ్,వర్కింగ్ ప్రెసిడెంట్ డి..గోపాల్ జి. అంబాజీ,క్యాషియర్ శివ రతన్ఎన్నుకోవడం జరిగినది. ఈ కార్యక్రమంలో బాన్సువాడ ఆర్టీసీ డిపో బిసి ఉద్యోగులు, అధికారులు, తదితరులు, పాల్గొన్నారు.

# ఆదిలాబాద్ జిల్లా వాసికి అరుదైనా గౌరవం

**మాజీ సర్పంచు కుటుంబానికి క్రాంతి "సేవ" పురస్కార అవార్డు**

**టైమ్స్ ఆఫ్ వార్త జిల్లా ప్రతినిధి ఆదిలాబాద్ అక్టోబర్12**

ఆదిలాబాద్ జిల్లా వాసికి అరుదైనా గౌరవం దక్కింది.జిల్లాలోని ఉట్నూర్ మండలం లక్కరం గ్రామానికి చెందిన మాజీ సర్పంచు మర్సకోల తిరుపతి సతీమణి మర్సకోల సరస్వతి తాజాగా హైదరాబాదులోని పొట్టి శ్రీరాములు యూనివర్సిటీ లో ను క్రాంతి పురస్కార అవార్డు ను అందుకున్నారు.మాక్స్ గ్లోబల్ సంస్థ వారు ప్రతి సంవత్సరం.వివిధ రంగాల్లో చేస్తున్న ఉత్తమ సేవలను గుర్తించి క్రాంతి సేవా పురస్కార అవార్డును అందిస్తు వస్తున్నారు.ఆదిలాబాద్ జిల్లాలోని వేనుకా బడ్డా మారుమూల ఆదివాసీ గిరిజన గ్రామల్లో యాక్షన్ ఎయిడ్.సంస్థ ద్వార చేపట్టిన అనేక సామాజీక సేవా కార్యక్రమాల్లో పాల్గొంటు ప్రజా సమస్యలు ,మహిళా చట్టాలపైన పర్యావరణ సమస్యల పైన అనేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించి ఆదివాసీల లో చైతన్యం నింపారు. ఆదిలాబాద్ జిల్లా ఉట్నూర్ మండలం లక్కారం గ్రామానికి చెందిన తోటి గిరిజన తెగకు చెందిన మర్సకోల సరస్వతి ని ఈ సంవత్సరం ఈ అవార్డుకు ఎంపిక చేశారు. శుక్రవారం హైదరాబాదు లో జరిగిన అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా




ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్. ప్రజా గాయకుడు గద్దర్ కూతురు వెన్నెల , తెలంగాణ మాజీ స్పీకర్ మధుసూదాన చారి చేతుల మీదుగా ఈ అవార్డు ను అమే అందుకున్నారు. మార్సాకోల సరస్వతి ఈ అవార్డు అందుకోవడము పట్ల హర్షం పలువురు హర్షం వ్యక్తము చేశారు.

# పుట్టినరోజు వేడుకలో పాల్గొన్న బిఆర్ఎస్ వర్కింగ్ కమిటీ అధ్యక్షులు కేటీఆర్



**ములుగు జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 12, టైమ్స్ ఆఫ్ వార్త :**

హైదరాబాదులోని తెలంగాణ భవన్లో ములుగు జిల్లా బి ఆర్ ఎస్ పార్టీ యువజన విభాగం అధ్యక్షులు కోకిల మహేష్ కుమార్తె పుట్టినరోజు సందర్భంగా బి ఆర్ ఎస్ పార్టీ వర్కింగ్ కమిటీ అధ్యక్షులు కేటీఆర్ స్వయంగా పాల్గొని కేక్ కట్ చేసి చిన్నారిని ఆశీర్వదించారు.నిండు నూరేళ్లు జీవించాలని విద్యాబుద్ధులతో విజయాలు సాధించాలని మనసారా ఆకాంక్షిస్తున్నట్లు ,ఆశీర్వదిస్తున్నట్లు తెలిపారు. కష్టపడే కార్యకర్తల కుటుంబాలకు అండగా, బాసటగా నిలవడంతో పాటు వారి సుఖసంతోషాల్లో పాల్గొనడం నిజంగా అనుభూతి నిస్తుందని ఈ సందర్భంగా కేటీఆర్ నాయకులకు తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర మాజీ మంత్రి వర్యులు కొప్పుల ఈశ్వర్ మాజీ రాష్ట్ర ఫుడ్ కార్పొరేషన్ చైర్మన్ రాజీవ్ సాగర్ పాల్గొన్నారు.

# జంపాల ప్రభాకర్ కుమారుడిని పరామర్శించిన తెలంగాణ రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్



**ములుగు, అక్టోబర్ 12, ప్రభాతవార్త :**

ములుగు జిల్లా, గోవిందరావుపేట మండల, మచ్చాపూర్ గ్రామానికి చెందిన ములుగు జిల్లా కిసాన్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జంపాల ప్రభాకర్ కుమారుడు కొన్ని రోజుల క్రితం పాముకాటుకు గురవగా వారిని తెలంగాణ రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ సుంకెట అన్వేష్ రెడ్డి పరామర్శించి, వారి యొక్క ఆరోగ్య పరిస్థితి గురించి తెలుసుకొని, ఆందోళన చెందాల్సిన అవసరం లేదని వారి కుటుంబానికి ధైర్యాన్ని అందించారు.ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు మరియు ములుగు నియోజకవర్గ కో ఆర్డినేటర్ గొల్లపల్లి రాజేందర్ గౌడ్, ములుగు మండల అధ్యక్షులు ఎండి. చాంద్ పాషా, ములుగు మండల వర్కింగ్ ప్రెసిడెంట్ నల్లెల్ల భరత్, కిసాన్ కాంగ్రెస్ జిల్లా ప్రచార కార్యదర్శి నూనేటి శ్యామ్, జంపాల సాగర్, జంపాల శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

# - పేదల పట్ల గొప్ప మనస్సు ఉన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

**- గత ప్రభుత్వములో కంటే మెరుగ్గా వెంగన్న**

**ముఖ్య మంత్రి సహాయ నిధి డబ్బులు మంజూరు**

**- ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు లబ్ధిదారులకు అందించిన రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమశాఖ మంత్రి సీతక్క**




**ములుగు జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 12, టైమ్స్ ఆఫ్ వార్త :**

ములుగు క్యాంప్ కార్యాలయంలో ఆదివారం 48 మంది లబ్ధిదారులకు 63 లక్షల విలువ గల చెక్కులను ములుగు నియోజక వర్గం లోని పలు మండలాలకు చెందిన లబ్ధిదారులకు అందించిన రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమశాఖ మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క ఈ సందర్భంగా మాట్లాడుతూ గత ప్రభుత్వములో ప్రైవేట్ హాస్పటల్ లో చికిత్స పొంది ముఖ్య మంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకుంటే ఏడాదిన్నర పట్టేది లక్ష ఖర్చు అవుతే కనీసం 20 వేలు కూడా వచ్చేవి కాదు కానీ ప్రజా ప్రభుత్వం ఏర్పాటు జరిగిన నాటి నుంచి ఇప్పటివరకు ప్రతి పేదవాడికి చేయూతను అందించాలనే లక్ష్యం తో మన ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి గారు లక్ష రూపాయలు ఖర్చు అవుతే 40 వేలు తగ్గకుండా వేను వెంటనే నిధులు మంజూరు చేస్తూ పేదల పక్షాన వాళ్లకు ఆర్థిక సాయం అందించడం జరుగుతుంది. అని మంత్రి సీతక్క అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర జిల్లా బ్లాక్ మండల గ్రామ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# శిథిలావస్థకు చేరుకున్న వాటర్ ట్యాంక్‌ను తొలగించి నూతనంగా నిర్మించాలి : బిజెపి



**టైమ్స్ ఆఫ్ వార్త ॥ బాన్సువాడ:**

బాన్సువాడ నియోజకవర్గం నసురుల్లాబాద్ మండలం లోని అంకోల్ గ్రామానికి సబంధించిన మంచినీటి ట్యాంకు శిథిలావస్థకు చేరుకుంది.ఈ ట్యాంకు నిర్మాణం జరిగే సుమారు 30 సంవత్సరాల పైనే ఉంటుంది.దీని విషయంలో చొరవ కూల్చి వేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.ఎటు వంటి ప్రమాదం సంభవించక ముందే అదికారులు మేల్కొనలీ.ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షులు చందూరి హన్మాండ్లు,పరిగె సంతోష్ రెడ్డి, మోహన్, చెన్ను రాములు,సాకేత్,గణేష్,సాయిలు,నితిన్ కుమార్,గ్రామ ప్రజలు, పాల్గొన్నారు.

# సంత్ శిరోమణి సద్గురు శ్రీ నాందేవ్ మహారాజ్ అడుగుజాడలో నడుచుకోవాలి

**నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ**



**టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ**

శిరోమణి సద్గురు శ్రీ నాందేవ్ మహారాజ్ అడుగుజాడలో నడుచుకోవాలని నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ పిలుపునిచ్చారు. ఆదివారం వినాయక్ నగర్లోని మహా వీరుల ప్రాంగణంలో నిర్వహించిన సంత్ శిరోమణి సద్గురు శ్రీ నాందేవ్ మహారాజ్ విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో ఆయన పాల్గొని విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సద్గురు నాందేవ్ మహారాజ్ 700 సంవత్సరాల క్రితమే మేరు కులస్తుల ఐక్యత కోసం పోరాడిన మహనీయుడన్నారు. ఆయన బోధనలు నేటి తరానికి కూడా ఎంతో ప్రేరణనిస్తాయని, మేరు సమాజం ఆయన ఆలోచనల ప్రకారం ఐక్యంగా ముందుకు సాగి సామాజిక అభివృద్ధికి కృషి చేయాలని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా వివిధ జిల్లాల నుండి మేరు కులస్తులు విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో పాల్గొనడం పట్ల ఎమ్మెల్యే ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పోల్కం గంగాకిషన్, సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి, ఈశ్వర్, నామ్ దేవ్ రావు, జిల్లా మేరు సంఘం సోమ హన్మంతరావు అధ్యక్షులు, కొట్టూరు దేవదాస్, కార్యదర్శి కొట్టూరు చంద్రకాంత్, కోశాధికారి నగర మేరు సంఘం, మంతెన దశరత్ అధ్యక్షులు, దర్శస్తు గంగాధర్ - కార్యదర్శి, యెన్ను సుదర్శన్ - కోశాధికారి, మేరు సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి పాత్రికేయునికి ఇళ్లు, ఇళ్ల స్థలాలు ఇవ్వాలి

**టీయూడబ్ల్యూజే రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు ఎ.కొమురయ్య**

**ములుగు జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 12, ప్రభాతవార్త :**

జిల్లాలో పనిచేస్తున్న ప్రతి పాత్రికేయునికి ఇళ్లు, ఇళ్ల స్థలాలు ఇవ్వాలని తెలంగాణ యూనియన్ వర్కింగ్ జర్నలిస్ట్ (ఐజేయు) రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు ఎనగందుల కొమురయ్య ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.గత ప్రభుత్వం పది సంవత్సరాల పాలనలో జర్నలిస్టులకు అదిగో ఇండ్లు ఇదిగో ప్లాట్లు అన్నట్లుగా వ్యవహరించింది. ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వం రెండు సంవత్సరాలు పూర్తి కావస్తున్నా జర్నలిస్టులను రేవంత్ రెడ్డి సర్కారు విస్మరించిందని ఆయన ఆరోపించారు.గతంలో బిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వం అప్పుడు ప్రతిపక్షంలో ఉండి, 2023 అసెంబ్లీ ఎన్నికల హామీలలో భాగంగా జర్నలిస్టుల కోసం ఇది చేస్తాం అది చేస్తాం మీ బాధలు మాకు తెలుసు, జర్నలిస్టులకు అండగా ఉంటామని తాము అధికారంలోకి రాగానే మిమ్మల్ని అన్ని విధాల ఆదుకుంటామని హామీలు ఇచ్చి తీరా అధికారంలోకి వచ్చి జర్నలిస్టులను ఆదమరిచిందని ఆయన విమర్శించారు.జర్నలిస్టులకు ఇప్పటివరకు ఏ విధమైన సంక్షేమ ఫలాలు అందించలేదని, సొంతింటి కల నెరవేరకముందే ఎంతోమంది పాత్రికేయులు అమరులయ్యారు. ఏలాంటి జీవన భృతి లేకుండా జర్నలిస్టులు ప్రభుత్వానికి ప్రజలకు వారధి లాగా పనిచేస్తూ జీవనం కొనసాగిస్తున్నారని టీయూడబ్ల్యూజే రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు ఆవేదన వ్యక్తం చేశారు.రాజు తలుచుకుంటే దెబ్బలకు కొదువా..



అన్నట్లుగా ములుగు జిల్లాలో గత పాలనాధికారి కలెక్టరేట్ సిబ్బందికి, వివిధ ప్రభుత్వ శాఖలలో ఉద్యోగులుగా పని చేస్తున్న సిబ్బందికి ఏ ఆంక్షలు లేకుండా ప్రభుత్వ భూములను అధికారులు, ప్రజాప్రతినిధులు ఇండ్ల ప్లాట్లను అప్పనంగా అప్పచెప్పారు. జిల్లాలో పనిచేస్తున్న వర్కింగ్ జర్నలిస్టుల విషయానికి వచ్చేసరికి ఎక్కడ లేని ఆంక్షలు విధించి, జర్నలిస్టులకు ఇండ్లు ఇంటి స్థలాలు ఇవ్వడానికి అడ్డుకట్ట వేస్తున్నారు ఇదెక్కడి అన్యాయమని పేర్కొన్నారు.ప్రభుత్వాలకు, ప్రభుత్వ అధికారులకు ప్రజాప్రతినిధులకు జర్నలిస్టులపై ఇంత కఠినత్వం ఎందుకు అని ప్రశ్నించారు.ఏ ఆంక్షలు లేకుండా, చిన్న, పెద్ద పత్రికలని తేడా లేకుండా వివిధ యూనియన్లకు అతీతంగా ఇల్లు,ఇళ్ల స్థలాలుకేటాయించాలని రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు కోరారు.

since 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com



## మాక్లూర్ లో మహాలక్ష్మి అమ్మవారికి బోనాలు.



టైమ్స్ ఆఫ్ వార్త - మాక్లూర్.

మాక్లూర్ కేంద్రంలో మహాలక్ష్మి అమ్మవారికి గ్రామప్రజలు ఖుషి పండుగను పురస్కరించుకొని బోనాలు తిశారు.ముందుగా గ్రామంలోని అన్నిదేవతలకు కొబ్బరికాయలు కొట్టి నైవేద్యాలు సమర్పించారు.ఈ పర్వదినాన్ని ప్రతిసంవత్సరం పంటలు చేతికందే సమయములో గ్రామస్తులులంత కలిసి ఒకేసారి కులాని ఒకటి, రెండు బోనాలచొప్పున ప్రత్యేకంగా రంగు రంగుల పులతో అలంకరించి, వారివారి కులపెద్దమనిషి ఇంటినుండి, కుల సంఘాలనుండి,బొనమెత్తుతామని గ్రామపెద్దలు,విడిసి తెలిపింది.మహాలక్ష్మి అమ్మవారి అనుగ్రహంతో పంటలు బాగాపండాలని, పాడి పంట, పిల్లాపాపలు గ్రామప్రజలు శుఖసంతోషాలతో విరజిల్లాలని, ఎలాంటి వ్యాధులు దరిచేరకుండా అందరు బాగుండాలని మొక్కులు మొక్కు కున్నారు. శివసత్తులు శివాలుగారు. ప్రతి కులస్తులు ప్రత్యేక నైవేద్యాలు సమర్పించి, యాటలను బలిచ్చి, కొబ్బరికాయలుకొట్టి మొక్కులుతీర్చుకున్నారు.బజాబజన్త్రీలతో, పోతారాజుల విన్యాసాలు ఆకట్టుకున్నాయి.విడిసి ప్రత్యేక లైటింగ్ ఏర్పాట్లు చేసింది. మహిళలు, యువతి, యువకులు, ఆడపడుచులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఇందూరు తిరుమల వ్యవసాయ క్షేత్రంలో మొదలైన వరి కోతలు



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ రూరల్

ఇందూరు తిరుమల గోవింద వనమాల క్షేత్రం నరసింగపల్లి ఆలయంలో ప్రాంగణంలో గల వ్యవసాయ క్షేత్రంలో ఈరోజు వరి కోతలు మొదలయ్యాయి. పొలం మైసమ్మకు ముందుగా పూజలు చేసి ఆ తర్వాత అన్నపూర్ణా మాతకు పూజ చేసి ఆలయ ప్రధాన ధర్మకర్త శ్రీవారు నరసింహారెడ్డి వరి కోతలను ప్రారంభించారు. పంటలు మంచిగా పండి ఈ రాష్ట్రం సుభిక్షంగా ఉండి ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని ఆలయ ప్రధాన ధర్మకర్త శ్రీమాన్ నరసింహ రెడ్డి ప్రార్థించారు.

## దామన్న సంతాప సభకు హాజరైన

### ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నాగరి గారి ప్రీతం





టైమ్స్ అఫ్ వార్త సూర్యపేట జిల్లా ప్రతినిధి(పోతరాజు వెంకన్న)

తుంగతుర్తి మండల కేంద్రంలో మాజీ మంత్రి వర్యులు టైగర్ రాంరెడ్డి దామోదర్ రెడ్డి సంతాప సభలో పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ శ్రీ నాగరిగారి ప్రీతం, సూర్యాపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు దరూరి యోగానంద చార్యులు ,పాల్గొని టైగర్ దామన్న చిత్రపటానికి పూలు వేసి నివాళులు అర్పించారు . వారితో బ్లాక్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు నర్సింగ శ్రీనివాస్,జాజిరెడ్డిగూడెం మండల పార్టీ అధ్యక్షుడు మోరపాక సత్యం, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు శిగా నసీర్ గౌడ్,అర్వపల్లి దేవస్థాన డైరెక్టర్ జెర్రిపోతుల సోమయ్య, జాజిరెడ్డిగూడెం గ్రామ శాఖ అధ్యక్షులు నర్సింగ కృష్ణమూర్తి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు వల్లాల ఖాజా.బింగి క్రిష్ణ.దొనకొండ వెంకన్న .కుంభం బన్నీ.గణేష్, పసుపులేటి సందీప్. ప్రవీణ్, యాలమకంటి యాదగిరి,కుంభం సురేష్, రవి, సురేష్, మహేష్, మధు, రాజు, నవీన్, సాయి,

## గ్రామ పంచాయతీ కార్మికుల జిల్లా మహాసభలకు పిలుపు...



టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

గ్రామ పంచాయతీ కార్మికుల జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్, వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి జంగం గంగాధర్ కార్మికులకు విజ్ఞప్తి చేశారు.తమ డిమాండ్ల సాధన, భవిష్యత్ కార్యాచరణ కోసం ఈనెల 16వ తేదీన నిజామాబాదు నగరంలోని సంఘ కార్యా లయం లో 11వ మహాసభలు నిర్వహించడానికి నిర్ణయించినట్లు ఆయన తెలిపారు.ఈ సందర్భంగా గంగాధర్ మాట్లాడుతూ.ఈ సంఘం అనేక ఉద్యమాలకు నాంది పలికిందని గుర్తు చేశారు. గ్రామాలను సస్యశ్యామలంగా ఉంచడంలోనూ, ప్రజల ప్రాణాలకు హాని కలిగించే వ్యాధుల నుండి కాపాడటానికి ముందు వరసలో నిలబడి సైనికుల వలె కృషి చేస్తున్న కార్మికులను ఆయన కొనియాడారు. ఎందరో కార్మికులు తమ ప్రాణాలను పణంగా పెట్టి గ్రామాల అభివృద్ధిలో నిమగ్నమై ఉన్నారని వివ రించారు. అయితే, గ్రామాల అభివృద్ధిలో నిరంతరం తమ శ్రమను, వయస్సును దారపోస్తున్న ఈ త్యాగాల కుటుం బాలకు ప్రభుత్వం కనీస గౌరవం, కనీస హక్కులు కల్పించడంలో విఫలమైందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.తమ హక్కులు నెరవేర్చు కోవడానికి సీ ఐటీయూ అను బంధంగా కార్మికులు అనేక పోరాటాలు చేశారని, నాయకులు కృషి చేశారని ఆయన తెలిపారు. మహాసభలు విజయవంతం కావడానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని ఆయన కార్మికులకు పిలుపునిచ్చారు.

## ఎమ్మెల్యే భూపతి రెడ్డి ని పరామర్శించిన

### మంత్రి వేవిక్ వెంకట స్వామి, వర్ధన్న పేట్ ఎమ్మెల్యే నాగరాజు



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

నగరంలోని కంటేశ్వర్ బైపాస్ లోగల నిజామాబాద్ రూరల్ క్యాంపు కార్యాలయంలో నిజామాబాద్ రూరల్ నియోజకవర్గ శాసన సభ్యుడు డాక్టర్ రేకులపల్లి భూపతి రెడ్డిని తెలంగాణ రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వేవిక్ వెంకట స్వామి, వర్ధన్న పేట్ ఎమ్మెల్యే నాగరాజు ఆదివారం పరామర్శించారు. భూపతి రెడ్డి మాతృమూర్తి రేకులపల్లి లక్ష్మీ నర్సమ్మ ఇటీవల మరణించిన సందర్భంగా తెలంగాణ రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంకట స్వామి, వర్ధన్న పేట్ ఎమ్మెల్యే నాగరాజు... భూపతి రెడ్డిని, ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. భూపతి రెడ్డి మాతృమూర్తికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ కో ఆపరేటివ్ యూనియన్ చైర్మన్, డీసీసీ అధ్యక్షుడు మానల మోహన్ రెడ్డి, పీసీసీ డెలిగేట్ శేఖర్ గౌడ్, పీసీసీ అధికార ప్రతినిధి వేణు యాదవ్, డీసీసీ ప్రధాన కార్యదర్శి భాస్కర్ రెడ్డి, సీనియర్ నాయకులు భోజన్న, ఉమ్మాజీ నరేష్, ఎ ఎం సీ భాగరెడ్డి, మాజీ సర్పంచ్ మోహన్, నిజామాబాద్ రూరల్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు, సొసైటీ చైర్మన్లు, డైరెక్టర్లు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు, అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# 14న రాష్ట్ర బందును విజయవంతం చేయండి

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



విద్య, ఉద్యోగ, రాజకీయ రంగాల్లో వెనుకబడిన వర్గాల తరగతులకు 42శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన జీవో నెం.9పై హైకోర్టు స్టే ఇవ్వడాన్ని నిరసిస్తూ, ఈనెల 14న తలపెట్టిన రాష్ట్ర బందును జయప్రదం చేయాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు కెంపుల నాగరాజు పిలునిచ్చారు. అఖిలపక్ష రాజకీయ పార్టీలు, బీసీ కులసంఘాలు, ప్రైవేట్ విద్యా సంస్థలు స్వచ్ఛందంగా మద్దతు ఇవ్వాలని కోరారు. ప్రజాస్వామ్య పద్ధతిలో, శాంతియుత వాతావరణంలో బందు పాటించాలని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల దృష్టికి బీసీలకు జరిగిన అన్యాయాన్ని తీసుకెళ్లాలని సూచించారు. జనాభా దామాషా పద్ధతిలో 56శాతం రిజర్వేషన్స్ బీసీలకు ఇవ్వాల్సిందేనని డిమాండ్ చేశారు. 56శాతం రిజర్వేషన్లు తమ హక్కని, నోటికాడి ముద్ద లాక్కుంటే, సహించబోమని హెచ్చరించారు. తాము ఎవరికి వ్యతిరేకం కాదని, తమ జోలికి వస్తే ఊరుకోమని, అన్ని లెక్కలు తీస్తామని పేర్కొన్నారు. సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం 50శాతం రిజర్వేషన్స్ మించరాదని ఉన్నప్పుడు, 10శాతం ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్స్ ఇచ్చి, 60శాతం ఎలా చేశారని కేంద్రాన్ని ప్రశ్నించారు. ఇది సుప్రీం కోర్టు తీర్పును ధిక్కరించడం కదానాని, 50శాతం జనరల్ కోటా నుంచి 10 శాతం తొలగించి, ఈడబ్ల్యూఎస్ కోటా కల్పించినప్పుడు ఆ పది శాతం కోటా ఎస్సీ, ఎస్టీ, బీసీలు కోల్పోయినట్టు కదా, ఇది ఈ సామాజిక వర్గాలకు నష్టం చేసినట్టు కదా అన్నారు. ఈడబ్ల్యూఎస్ లకు కేటాయించిన పది శాతంలో బీసీ, ఎస్సీ,ఎస్టీల వాటా ఎందుకు లేదని ప్రశ్నించారు. ఎస్సీ, ఎస్టీ, బీసీలు ఆర్థికంగా వెనుకబడిన తరగతుల వారు కదానని, వారు వైట్ రేషన్ కార్డుదారులు కాదనని బహుజన సమాజం ప్రశ్నిస్తుందని తెలిపారు. 10శాతం జనరల్ కోటా నష్టపోయిన తమకు ఈడబ్ల్యూఎస్ కోటాలో అవకాశం కల్పించాల్సిందేనని డిమాండ్ చేశారు. రిజర్వేషన్ల విషయంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ద్వంద వైఖరి సరికాదని హితవు పలికారు.

## బీడీ పరిశ్రమపై జీఎస్టీ ఎత్తివేయాలి

### బహుళజన బీడీ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎస్. సిద్ది రాములు డిమాండ్




టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

బిజెపి కేంద్ర ప్రభుత్వం బీడీ పరిశ్రమపై విధించిన జీఎస్టీ ని ఎత్తివేయాలని బహుళజన బీడీ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎస్. సిద్ది రాములు బిజెపి కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బహుళజన బీడీ కార్మిక సంఘం 2వ రాష్ట్ర మహాసభలు నిజామాబాద్ జిల్లా కేంద్రంలో జరుగుతున్నాయి. 11న పాత కలెక్టరేట్ గ్రౌండ్ లో మొదటి రోజు బహిరంగ సభ అనంతరం రెండవ రోజు నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని న్యూ అంబేద్కర్ భవన్ లో 13 జిల్లాల నుంచి హాజరైన బహుళజన బీడీ కార్మిక సంఘం ప్రతినిధుల సమావేశంలో ఎస్. సిద్ది రాములు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యంగా ఉత్తర తెలంగాణ ప్రాంతంలో 8 లక్షల మంది బీడీ కార్మికులు చాలిచాలని వేతనాలతో ఉపాధి పొందుతున్నారని తెలిపారు.పుండు మీద కారం చల్లినట్లుగా కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం బీడీ పరిశ్రమపై జీఎస్టీ విధించడంతో పరిశ్రమ తీవ్రమైన ఆర్థిక సంక్షోభంలోకి నెట్టబడిందన్నారు. బీడీ కార్మికులను ఆదుకునేందుకు కేంద్ర ప్రభుత్వం 6 వేలు రాష్ట్ర ప్రభుత్వం 4 వేలు కలిపి నెలకు 10 వేల రూపాయల జీవన భృతి చెల్లించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు బీడీ కార్మికుల సంక్షేమానికి ప్రత్యేక సంక్షేమ పథకాలు అమలు చేయాలని డిమాండ్. బీడీ కార్మికులకు పీఎఫ్ తోపాటు ఈఎస్ఐ, ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐసియుటిసి రాష్ట్ర అధ్యక్షులు అనిల్ కుమార్,బహుజన లెఫ్ట్ ట్రేడ్ యూనియన్స్ రాష్ట్ర అధ్యక్షులు దండి వెంకట్, బహుళజన బీడీ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం. ఆంజనేయులు, బహుజన లెఫ్ట్ మహిళా సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు సబ్బని లత, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎన్. ఎల్లయ్య, చాట్ల పోశవ్వ, బి. అరుణ, బి. జగదీష్, ఎస్. డి. సయ్యద్, లక్ష్మి, భారతి, గంగా మణి,బిఎల్ టీయూ నిజామాబాద్ నగర ప్రధాన కార్యదర్శి గంగా శంకర్, బీడీ పరిశ్రమ విస్తరించిన13 జిల్లాల నుంచి 300 మంది కార్మిక ప్రతినిధుల హాజరయ్యారు.

## పలువురు పోలీసులు ఇన్స్పెక్టర్ల బదిలీ...

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

"పలువురు పోలీసులు ఇన్స్పెక్టర్లు బదిలీ అయ్యారు. మల్టీ జోన్ -1 పరిధిలో సీఐలను బదిలీ చేస్తూ ఐజీ చంద్రశేఖర్ రెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు.వి. వినయ్‌కుమార్‌ను ఖమ్మం కమిషనరేట్ పరిధిలోని వైరా సీఐగా నియమించారు. కాగా వినయ్‌కుమార్ ప్రస్తుతం వెయిటింగ్‌లో ఉన్నారు. గతంలో టీజీసీఎస్‌బీ ఇన్‌స్పెక్టర్‌గా డిప్యుటేషన్‌పై పంపగా.. ఆ ఉత్తర్వులను రద్దు చేసి వైరాకు ట్రాన్స్‌ఫర్ చేశారు. అక్కడ పని చేస్తున్న ఎన్ సాగర్‌ను మల్టీ జోన్-1 కార్యాలయంలో రిపోర్టు చేయాలని ఐజీ ఆదేశించారు. కామారెడ్డి పోలీస్ కంట్రోల్ రూమ్‌లో పని చేస్తున్న తుల శ్రీధర్‌ను బాన్సువాడ ఎస్‌హెచ్‌వోగా నియమించారు. అక్కడ విధులు నిర్వర్తిస్తున్న మందాల అశోక్‌ను ఐజీ కార్యాలయంలో రిపోర్టు చేయాలని ఐజీ ఉత్తర్వులు జారీ చేశారు.

## నూతన మద్యం పాలసీ కేటాయింపు లో రిజర్వేషన్ సౌకర్యం

### నిర్మల్ జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారీ అబ్దుల్ రజాక్,



టైమ్స్ ఆఫ్ వార్త జిల్లా ప్రతినిధి ఆదిలాబాద్ అక్టోబర్ 12

నూతన మద్యం పాలసీ కేటాయింపు లో రిజర్వేషన్ సౌకర్యం ఉన్నట్లు నిర్మల్ జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారీ అబ్దుల్ రజాక్ వెల్లడించారు.నిర్మల్ జిల్లాలోని (47) మద్యం దుకాణాలలో (09) తొమ్మిది దుకాణాల కు రిజర్వేషన్ కల్పించినట్లు తేలిపారు.రిజర్వేషన్ ప్రకారం గౌడ కులస్తులకు (03), ఎస్సీలకు (05) మరియు ఎస్టీలకు (01) షాపు చొప్పున కేటాయింపు చేసినట్లు ప్రకటించారు.ఈ నేల 18 వ తేదీ వరకు ధరకాస్తులు స్వీకరించడము జరుగుతుందని, ఈ నేల 23న జిల్లా కలెక్టర్ అద్వర్యంలో లక్కీ లాటరీ ద్వార మద్యం దుకాణం లు కెటాయించడ ము జరుగుతుందని అన్నారు.జిల్లాలోని నర్సాపూర్ జీ షాప్ నంబర్ 2 ను ఎస్టి కి, ఎస్ సి కి సోన్ నంబర్ 2 సారంగపూర్ 01కడెం షాప్ 1బైంసా ముస్సిపాల్టీ షాప్05 తనూర్ షాప్ లు ,నిర్మల్ మునిసిపాలిటీ షాప్01కుబీర్ షాప్ 01పెంబి దుకాణం లు గౌడ్స్ కు రిజర్వేషన్ చేయడం జరిగిందని అన్నారు.రిజర్వేషన్ కేటగిరీ లో దారఖస్తు చేసేవారు తెలంగాణ ప్రభుత్వం చే జారి చేసిన కుల ధృవీకరణ పత్రం జత చేయాలని.ప్రస్తుతం కుల ధృవీకరణ పత్రం లేని వారు కూడా దారఖస్తు చేసుకోవచ్చు అన్నారు. ఎక్సైజ్ అధికారీ కార్యాలయం లో ఉన్న అండర్టేకింగ్ జత చేయాలని తర్వాత కుల ధృవీకరణ పత్రం 15.11.2025 లోగ సమర్పించాలన్నారు.రిజర్వేషన్ కేటగిరీ దరఖాస్తులు దాఖలు చేయాలని సూచించారు. దరఖాస్తులను జిల్లా కార్యాలయం లో ఉచితంగా ఇస్తామని తెలిపారు.ప్రతి దరఖాస్తుకు ఆధార్ కార్డు లేదా పాన్ కార్డు, మరియు మూడు (3) కలర్ పాస్పోర్ట్ సైజ్ ఫోటో లు జత చేసి ప్రతి దరఖాస్తు వెంబడి రూ.3,00,000/- (మూడు లక్షలు) దరఖాస్తు రుసుంగా నాన్ రిఫండబుల్ ఫీ చెల్లించాలన్నారు. ఒక వ్యక్తి ఎన్ని దరఖాస్తులైన వేయడాని అవకాశం ఉంటుంది అన్నారు. డిడి లేద చలాన్లను "జిల్లా ప్రొహిబిషన్ మరియు ఏక్సైజ్ అధికారి, నిర్మల్ పేరు మీద " పేరున తీయాల్సి ఉంటుంది అన్నారు.దరఖాస్తు ఫారాలను జిల్లా ప్రొహిబిషన్ మరియు ఏక్సైజ్-అధికారి నిర్మల్, 2వ అంతస్తు. రూం నెం.13 లోని, కలెక్టరేట్, నిర్మల్ లొ దాఖలు చేయాలని ఒక ప్రకటనలొ తెలిపారు. మరిన్ని వివరాలు తెలుసుకోవడానికి ఈ దిగువ ఫోన్ నంబర్లకు సంప్రదించాలని తెలిపారు.8712658774,8712658790,8712658791.లను సాంప్ర దించాలని కోరరు.

since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
సోమవారం, 13-10-2025


# యోగాతో మానసిక ప్రశాంతత సాధ్యం

- బ్రహ్మబాబా ఆరాధనలో ఆత్మానందం
- ఎమ్మెల్సీ శ్రీపాల్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ బోడ డిన్న అనయ్









**స్టేట్ బ్యూరో,అక్టోబర్12,టైమ్స్ఆఫ్ వార్త:**
మెడిటేషన్ (యోగా) తో మానసిక ప్రశాంతత సాధ్యం, బ్రహ్మ బాబా ఆరాధనలో ఆత్మానందం కలుగుతుందనీ ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ శ్రీపాల్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ బోడ డిన్న అనయ్ అన్నారు. ఆదివారం రాజస్తాన్ మౌంట్ అబూ లో ప్రజాపిత బ్రహ్మ కుమారి ఈశ్వరీయా విశ్వవిద్యాలయం వారి ఆధ్వర్యంలో నిర్వహించిన గ్లోబల్ సమ్మిట్ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వాహకులు వారిని శాలువాలతో సత్కరించి, బ్రహ్మకుమారి కానుక, టోలిలను అందించారు. అనంతరం వారు మాట్లాడుతూ... ప్రజాపిత బ్రహ్మ కుమారి ఈశ్వరీయా విశ్వవిద్యాలయం వారు విశ్వశాంతి కోసం ప్రపంచ వ్యాప్తంగా సుమారు 194 దేశాలలో వారి సెంటర్లను ఏర్పాటు చేసి, మెడిటేషన్ ద్వారా ఆత్మ, పరమాత్మ లపై పరిజ్ఞానాన్ని సాధించి, రాజయోగం పొందే విధానాన్ని ప్రజలకు అందిస్తున్నారని తెలిపారు. వీరు తెలిపిన బోధనల వలన ప్రజలలో సత్ప్రవర్తన పెరిగి, చెడు మార్గాలను (కామ, క్రోధాలను) వదిలి ప్రజలు శాంతిజీవనం సాగిస్తారని అన్నారు. ఈ గ్లోబల్ సమ్మిట్ కార్యక్రమంలో ప్రపంచ దేశాల ప్రజలు పాల్గొని, బ్రహ్మకుమారి ఈశ్వరీయా విశ్వవిద్యాలయం వారు తెలిపే అమూల్యమైన విశ్వశాంతి సందేశాలను తమ తమ దేశాలలో, రాష్ట్రాలలో విస్తరింపచేసి, శాంతిని స్థాపిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో రాజయోగి మృత్యంజయ బాయ్, బ్రహ్మకుమారి సుజాత, బ్రహ్మకుమారి చంద్రకళ, బ్రహ్మకుమారి రమేష్, భాస్కర్, శివ, రామ్మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# నిండు జీవితానికి..రెండు చుక్కలు

ముఖ్య అతిథిగా కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్..



**టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి**
124 అల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఎల్లమ్మబండ ప్రభుత్వ హాస్పిటల్ లో నిర్వహిస్తున్న పల్స్ పోలియో చుక్కల కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ హాజరై పిల్లలకు అందిస్తున్న పోలియో చుక్కల కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్, మాట్లాడుతూ తల్లితండ్రులందరూ బాధ్యతగా తీసుకుని ఐదు ఏళ్ల వయస్సు లోపు ఉన్న పిల్లలకు విధిగా పోలియో చుక్కలు వేయించాలని అన్నారు. పోలియో వ్యాధికి టీకా తప్ప మరోక పరిష్కరం లేదు కాబట్టి పిల్లల ఆరోగ్యం విషయంలో అశ్రద్ధ వహించకుండా తప్పనిసరిగా పోలియో డ్రాప్స్ వేయించాలని సూచించారు. కార్యక్రమంలో అనిల్ రెడ్డి, పోశెట్టిగౌడ్, సత్తయ్య, డాక్టర్ మౌనిక, సుజిలీలా, వైద్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు..

# పట్వారి శశిధర్ నేతృత్వంలో 124 డివిజన్ లో ఓటు చోరీ సంతకాల సేకరణ కార్యక్రమం



**టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి**
ఆల్విన్ కాలనీ 124 డివిజన్ ఎల్లమ్మబండ జయ శంకర్ కాలనీ ఫేస్2 లోని జయశంకర్ కల్చరల్ వెల్ఫేర్ అసోసియేషన్ వారు నేడు కాలనీలో "టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి, గ్రేటర్ హైదరాబాద్ స్టాండింగ్ కమిటీ సభ్యులు వి.జగదీశ్వర్ గౌడ్ ఆదేశాలమేరకు ఓటు చోరీ కార్యక్రమాన్ని ఆల్విన్ కాలనీ 124 డివిజన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పట్వారి శశిధర్ నేతృత్వంలో జరిగింది.ఈ సందర్బంగా వారు మాట్లాడుతు ఓటు చోరీ పై నిర్వహించిన సంతకాల సేకరణ కార్యక్రమం,మన అగ్రనేతలు రాహుల్ గాంధీ, మీనాక్షి నటరాజన్,టీపీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్,ఏఐసీసీ సభ్యులు ఆదేశలమేరకు ఓటు చోరీ కార్యక్రమాన్ని చేయటం జరిగింది.మన ప్రియతమ పట్వారి శశిధర్ ఆధ్వర్యంలో నిర్వహించిన సంతకాలు సేకరణ కార్యక్రమానికి కాలనీలోని ప్రజలు అందరు పెద్ద ఎత్తున పాల్గొని ఓటు చోరీ కి మద్దతు తెలిపారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు, కమిటీ సభ్యులు ప్రెసిడెంట్ రామ్ రెడ్డి ,జనరల్ సెక్రటరీ దేవానాయక్,సీనియర్ మహమ్మద్ గఫూర్, నరేష్,సురేష్,రమేష్ మహిళలు రఘు స్వరూప, మొహమ్మద్ వహీదా,నూరాజాను, తాహెరా, జానకి, అరుణ, మొహర మ్మా, నాగ బేబీ, బుజ్జి, కాలనీవాసులు, సాజిద్ పాషా, సతీష్ రాజ్, నేతాజీ, శివశంకర్, యాదవ్, కార్యకర్తలు, యువకులు,టీం పట్వారి, తదితరులు పాల్గొన్నారు..

# మంత్రి వివేక్ వెంకటస్వామికి వినతిపత్రం సమర్పించిన తెలంగాణ మాల సంఘం ప్రతినిధులు

**టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:**



బొగ్గు, గనులు,ఉపాధి, పారిశ్రామిక కార్మిక శాఖ మంత్రిని ఆదివారం కలిసి మాల సంఘం తెలంగాణ వ్యవస్థాపకులు అయ్యల సంతోష్ వినతిపత్రం అందజేసి, మాలలకు రోస్టర్ విధానం లో అన్యాయం జరుగుతుందని వాటిని సవరించాలని, మాలలకు ఎస్సీల రిజర్వేషన్ శాతాన్ని పెంచాలని వినతి పత్రం అందజేశారు. దీనికి మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేందుకు తన వంతు కృషి చేస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో బీర్కూర్ మండల అధ్యక్షులు బేగరి గంగాధర్, ప్రవీణ్ కుమార్,మిలింద్, పాల్గొన్నారు.

# చింతకాని పోలీసుల ఔదార్యం..



**టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని**
చింతకాని మండలం నాగులవంచ పెట్రోల్ బంక్ సమీపంలో ఆగి ఉన్న లారీని ఢీకొన్న ద్విచక్రవాహనం.ద్విచక్ర వాహనంపై ఉన్న ముష్టికుంట్ల కు చెందిన తండ్రి, కొడుకులకు తీవ్ర గాయాలు, తండ్రి పరిస్థితి విషమం.ఆ సమయంలో అటుగా వెళుతున్న చింతకాని పోలీసులు.ఏఎస్ఐ లక్ష్మణ్, బ్లూ కోల్ట్ సిబ్బంది ఆధ్వర్యంలో క్షతగాత్రులను పోలీస్ వాహనం లో హుటాహుటిన ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి తరలింపు..

# అక్రమ ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్లు సీజ్

అనుమతులు లేకుండా ఇసుక తరలిస్తే కఠిన చర్యలు : ఎస్ఐ వీరేందర్



**టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని**
గంధసిరి మున్నేటి నుండి ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుకను తరలి స్తున్న 3 ట్రాక్టర్లను చింతకాని ఎస్ ఐ వీరేందర్ తన సిబ్బందితో కలిసి పట్టుకొని పోలీస్ స్టేషన్ కు తరలించి డ్రైవర్లు, ఓనర్ల పైన వారిపై కేసు నమోదు చేసి ట్రాక్టర్లను సీజ్ చేశా రు. ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుకను తరలిస్తే చట్టపరంగా కేసులు నమోదు చేసి వాహనాలను కోర్టుకు అప్పజెప్పడం జరుగు తుందని హెచ్చరించారు.

# మహిళా చైతన్యం.. రుద్రూర్‌లో ఘనంగా నిర్వహణ....

**టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:**
బాన్సువాడ నియోజకవర్గంలోని రుద్రూర్ గ్రామంలో పత్రీజీ ఆధ్వర్యంలో మహిళా చైతన్యం కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి సీనియర్ పిరమిడ్ మాస్టర్హాశోభారాణి ఇన్కమ్ టాక్స్ ఆఫీసర్,హైహైదరాబాద్ ,ప్రధాన అతిథిగా హాజరై, తన ఆత్మజ్ఞాన సందేశాన్ని ధ్యానులకు అందించారు.ఆమె మాట్లాడుతూ ు "ప్రతి మహిళ తన అంతరంగ శక్తిని తెలుసుకుని, ధ్యానం ద్వారా జీవన సార్థకత సాధించాలి" అని ప్రేరణనిచ్చారు. కార్యక్రమంలో అనేకమంది ధ్యానులు పాల్గొని, ఆధ్యాత్మిక ఆనందంలో తేలిపోయారు.కార్యక్రమానికి అన్నదానం సేవ అందించినవారు సోప్ప శంకర్ , పుష్పహాధ్యానులకు ఆహార సదుపాయం కల్పించారు.ఈ కార్యక్రమాన్ని స్థానిక పిరమిడ్ మాస్టర్లు సమన్వయంతో విజయవంతంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో వెంకటేశ్వర దేశాయ్,( అడ్వకేట్)కేవీ మోహన్ డి సతీష్ గౌడ్, మైపాల్, లింగ తదితరులు పాల్గొన్నారు

# రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి



**టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని**
ఖమ్మం జిల్లా కొణిజెర్ల మండల ఉపాధి హామీ పథకం సాంకేతిక సహాయక లు బంధం లక్ష్మీనారాయణ చింతకాని మండలం నాగులవంచ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందినాడు ఆయన ప్రక్కనేఉన్నకుమారుడికితీవ్రమైన గాయాలుఅవటంతో ఆస్పత్రికి తరలించారు.

# పోలియోతో అంగవైకల్యం దూరం..

ప్రతీ తల్లిదండ్రులు బాధ్యతగా రెండు చుక్కలు వేపించాలి

మున్సిపాలిటీ అధ్యక్షులు ఆకుల ఆనంద్ కుమార్

**టైమ్స్ ప్రతినిధి - ఇబ్రహీంపట్నం**



ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ కేంద్రంలో 12వ వార్డు బృందావనం కాలనిలోపల్స్ పోలియో చుక్కల కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ అధ్యక్షులు ఆకుల ఆనంద్ కుమార్ మాట్లాడుతూ, నిండు జీవితానికి రెండు చుక్కలని, ప్రతీ తల్లిదండ్రులు వాళ్ళ బాధ్యతగా అప్పుడే పుట్టిన చిన్నారుల నుండి 5సంవత్సరాల పిల్లలకు పల్స్ పోలియో చుక్కలు వేపించాలని అన్నారు. పిల్లలు అంగవైకల్యం చెందకుండా పల్స్ పోలియో దోహదపడుతుందని తెలిపారు.పిల్లలకు పల్స్ పోలియో చుక్కలు ఇస్తున్న సిబ్బందిని అభినందించారు.

# ఘనంగా నల్లబెల్లిలో పాస్టర్స్ డే వేడుకలు

**వర్ధన్నపేట,అక్టోబర్12,టైమ్స్ఆఫ్ వార్త:**
వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండలం నల్లబెల్లి గ్రామంలో పాస్టర్స్ డే సందర్భంగా ఆదివారం ఎక్లేసియా పెంతుకోస్తు ప్రార్థన మందిరంలో పాస్టర్ సుమన్ ఆధ్వర్యంలో ఘనం గా పాస్టర్స్ డే వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా పాస్టర్ సుమన్ మాట్లాడుతూ... దేవుని చిత్తమును నెరవేర్చేందుకు దైవజనులను దేవుడు ఎంచుకుంటారని అని స్పష్టం చేశారు. ప్రజలను మంచి మార్గంలో నడిపేందుకు యేసు చూపిన మార్గంలో నడవాలని సూచించారు. ఏసుప్రభు యొక్క బోధలు మార్గాలు మనుషులను సన్మార్గంలో నడిపిస్తాయని జ్ఞాపకం చేశారు. అంతేకాకుండా మన దేశంలో క్రైస్తవ సంస్థల ద్వారా చదువు ఉద్యోగం మనుష్యుల నైతిక విలువలు తెలిసేలా దోహదపడ్డారని గుర్తు చేశారు. ఈ సందర్భంగా సంఘ పెద్దలు సండే స్కూల్ పిల్లలు పాస్టర్ సుమన్ ను శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో సంఘ పెద్దలు అబ్రహం, సునీతమ్మ, శోభ, గోపాల్, రజిత, కుమార్, కృష్ణవేణి, దయాకర్, స్వరూప, బాబు, బ్లెస్సి నిస్సి, అక్షయ్, ఆరాధ్య, అవినాష్, అవంతిక, ఎఫ్సిగా మనవి జాయ్ సండే స్కూల్ టీచర్ సౌజన్య తదితరులున్నారు.



# పల్స్ పోలియోలో పాల్గొన్న టిపిసిసి ఉపాధ్యక్షులు బండి రమేష్..

**టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి**



తెలంగాణలో పోలియో తిరిగి రాకుండా చూసేందుకు.. రంగారెడ్డి, మేడ్చల్ సహా ఆరు జిల్లాల్లో ప్రత్యేక పల్స్ పోలియో టీకా కార్యక్రమంలో భాగంగా కూకట్ పల్లి లోని రాందేవ్ రావు హాస్పిటల్ ఏర్పాటు చేసిన శిబిరంలో టిపిసిసి ఉపాధ్యక్షులు, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్ చిన్నారులకు పోలియో చుక్కలు వేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలియో కేసులు నమోదవుతున్న పొరుగు దేశాల నుంచి రాకపోకలు ఉ న్నందున.. ఐదేళ్ల లోపు ఉన్న దాదాపు 17.5 లక్షల మంది పిల్లలకు టీకాలు వేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందన్నారు. ఈ కార్యక్రమంలో కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వర రావు, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ లక్ష్మయ్య, ఏ ఎమ్ సి వైస్ చైర్మన్ ప్రకాష్ ముదిరాజ్, డాక్టర్ కల్పన, తదితరులు పాల్గొన్నారు.

# ఎనిమిదేళ్ల చిన్నారిపై యువకుడి అత్యాచారం

హైదరాబాద్: హైదరాబాద్‌లో దారుణ ఘటన చోటు చేసుకుంది. గంజాయి మత్తులో ఓ దుండగుడు 8 ఏళ్ల చిన్నారిపై అత్యాచారానికి పాల్పడ్డాడు. దంపతులు హైదరాబాద్ ?సైదాబాద్ పరిధిలోని సింగరేణి కాలనీలో కూతురు(8), కుమారుడు(7) లతో నివసిస్తూ, కూలీ పనులు చేస్తూ జీవనం సాగిస్తున్నారు. దంపతులిద్దరు కూలీ పనులకు వెళ్లిన సమయంలో ఇద్దరు చిన్నారులను ఇంటికి పిలిచాడు ఓ యువకుడు. సోదరుడి ముందే బాలికపై అత్యాచారానికి పాల్పడ్డాడు. ఎవరికైనా చెబితే చంపేస్తానని బెదిరించాడు. బాలిక అనారోగ్యానికి గురవ్వగా, తల్లిదండ్రులు చిన్నారి తమ్ముడిని నిలదీశారు. దీంతో ఆ బాలుడు జరిగిన విషయాన్ని చెప్పాడు. చైల్డ్ వెల్ఫేర్ కమిటీ సహాయంతో సైదాబాద్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసి చేసిన పోలీసులు పరారీలో ఉన్న నిందితుడి కోసం గాలిస్తున్నారు.

since 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com



### నామినేటెడ్ పదవుల నియమకాలలో

# మహిళలకు ప్రాధాన్యత కల్పించాలి

- మహిళా కాంగ్రెస్ పార్టీని బూత్ స్థాయి నుండి జిల్లా, మండల, గ్రామస్థాయి వరకు కమిటీలు వేసి పటిష్ట పరుస్తాం
- జరగబోవు స్థానిక సంస్థల ఎన్నికల అభ్యర్థుల కేటాయింపులు మహిళలకు ప్రాధాన్యత కల్పించాలి
- యాదాద్రి భువనగిరి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు నీలం పద్మ



టైమ్స్ ఆఫ్ వార్త – యాదాద్రి జిల్లా ప్రతినిధి



కాంగ్రెస్ పార్టీని బూత్ స్థాయి నుండి పటిష్టపరిచేందుకు జిల్లా, మండల, గ్రామస్థాయి కమిటీలు వేసి విస్తృతస్థాయిలో పటిష్ట పరిచేందుకు కృషి చేస్తామని యాదాద్రి భువనగిరి జిల్లా మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు నీలం పద్మ పిలుపునిచ్చారు. యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాప్ కార్యాలయంలో జిల్లాస్థాయి మహిళా కాంగ్రెస్ నేతలతో ఆదివారం సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మహిళా జిల్లా కాంగ్రెస్ పార్టీ ఇంచార్జులు అల్లూరి కృష్ణవేణి, మద్దూరి మాలికలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షురాలు నీలం పద్మ మాట్లాడుతూ బిజెపి దొడ్డి దారిన అధికారాన్ని హస్తగతం చేసుకునేందుకు చేపడుతున్న ఓట్ చోర్.. గద్దీ చోడ్ నినాదాన్ని గ్రామ గ్రామాన ప్రజలకు తెలియపరిచే విధంగా మహిళా కాంగ్రెస్ పార్టీ కార్యచరణ ప్రణాళికలను చేపట్టబోతుందని వివరించారు.జనాభాలో సగభాగమున్న మహిళలు రాజకీయంగా వెనుకబడి ఉన్నారని ఆమె అన్నారు. పార్లమెంట్,శాసన సభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు విజయం సాధించేందుకు ఎంతగానో కృషి చేసిన విషయం నేతలు మరువ రాదని ఆమె తెలిపారు. భవిష్యత్తులో తెలంగాణ ప్రభుత్వం నిర్వహించబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ సూచించిన అభ్యర్థులు విజయం కోసం కృషియాలని పిలుపునిచ్చారు. పార్లమెంట్ ప్రతిపక్ష నాయకుడు, కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకుడు రాహుల్ గాంధీ దేశవ్యాప్తంగా చేపట్టిన వోట్ చొర్.. గద్ది చోడ్ ఉద్యమాన్ని మద్దతిస్తూ, భారతీయ జనతా పార్టీ జాతీయ ఎలక్షన్ కమిషన్ తో కుమ్మక్కై అక్రమ మార్గాల ద్వారా అధికారంలోకి వచ్చేందుకు చేస్తున్న ప్రయత్నాలను నిరోధించేందుకు ప్రతి కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఉద్యమ ఉద్యమించాల్సిన బాధ్యత ఉందన్నారు. ప్రజలకు రాజ్యాంగబద్ధంగా సంతరించిన తమ ఓటు హక్కును బిజెపి తస్కరించేందుకు చేస్తున్న కుయుక్తులను కూడా కాంగ్రెస్ వాదులందరూ అరికట్టాల్సిన బాధ్యత ఉందన్నారు. ఎస్ఐఆర్ పేరిట కాంగ్రెస్ ఓట్లకు తొలగించి అక్రమ మార్గాల ద్వారా భారతీయ జనతా పార్టీ మళ్లీ విజయం సాధించాలని చూస్తుందని ఆమె ఆరోపించారు. బిజెపి అనుసరిస్తున్న విధానాలను వ్యతిరేకిస్తూ,రాజ్యాంగాన్ని రక్షించుకునేందుకు ప్రతి ఒక్కరు ఉద్యమించాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని నీలం పద్మ తెలిపారు. రాష్ట్ర మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు సునీత రావు ఆదేశాల మేరకు,జిల్లా కాంగ్రెస్ పార్టీ మహిళ నాయకులు నిర్వహించిన సమావేశంలో జిల్లా జనరల్ సెక్రెటరీ కవిత, వడ్డూరి సిద్దిలక్ష్మి, మండల అధ్యక్షులు నాగలక్ష్మి. రేణుక. మమత. స్వాతి. జ్యోతి శిరీష కవిత. రేణుక లక్ష్మి ఇంద్రజ మమత ఉమా అలివేలు ఉషారాణి శోభారాణి లత వాణి మంగమ్మ రేణుక మండల కమిటీలు, బ్లాక్ కమిటీలు, పట్టణ కమిటీలు, బూత్ కమిటీల సభ్యులు తదితరులున్నారు.

## ప్రజా ప్రభుత్వం పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లండి

(మొదటి పేజీ తరువాయి)..

మహిళా సంఘాలకు వడ్డీలేని రుణాలు, పల్లెల్లో సిసి రోడ్లు, కల్వర్టులు, డ్రైనేజీ లు, బిటి రోడ్లకు భారీ నిధులు కేటాయించామని తెలిపారు. "ములుగు నియోజకవర్గంలో ఇప్పటివరకు 30 కోట్ల రూపాయలతో సీడీఎఫ్ పనులు జరిగాయి. ఏటూరు నాగారంలో బస్ డిపో, ములుగులో కొత్త బస్టాండ్, పంచాయతీ రాజ్ శాఖ ద్వారా రూ.310 కోట్ల అభివృద్ధి పనులు ప్రారంభమయ్యాయి" అని పేర్కొన్నారు. కాంగ్రెస్ కార్యకర్తలందరూ ప్రజల మధ్య ఉండి, ప్రభుత్వ పథకాలను ఇంటింటికీ చేర్చాలని సూచించారు. "పార్టీ కోసం కష్టపడిన వారినే స్థానిక సంస్థల ఎన్నికల్లో టికెట్లు ఇస్తాం. నాయకులు, కార్యకర్తల మధ్య విభేదాలు ఉంటే మాట్లాడుకొని పరిష్కరించుకోవాలి. సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం చేసే వారిని పట్టించుకోవద్దు. మేము పని చేస్తాం, చేసిన పనులను ప్రజలకు తెలియజేస్తాం" అని అన్నారు. 'బీసీల అభివృద్ధి కోసం కాంగ్రెస్ చేస్తున్న కృషిపై బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు అడ్డంకులు సృష్టిస్తున్నాయి. ప్రజల సంక్షేమం చూసి ఆ పార్టీలకు కడుపుమంటగా మారింది" అని విమర్శించారు. రాష్ట్రాన్ని దశాబ్దం పాలించిన బీఆర్ఎస్ కొత్త రేషన్‌కార్డులు ఇవ్వలేదని, ధనవంతులకు రైతుబంధు ఇచ్చి పేద రైతులను నిర్లక్ష్యం చేసిందని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత పేదలకు రేషన్‌కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా వంటి పథకాలను అమలు చేస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవిచందర్, ములుగు మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కల్యాణి, మేడారం పూజారులు, కాంగ్రెస్ రాష్ట్ర–జిల్లా–మండల నాయకులు, యూత్ కాంగ్రెస్, కాంగ్రెస్ ప్రతినిధులు పాల్గొన్నారు.

## తాటి చెట్టుపై నుండి పడి కల్లుగీత కార్మికుడు మృతి

**ప్రభుత్వం 10 లక్షల ఎక్స్గ్రేషియా చెల్లించాలని డిమాండ్**

**తుంగతుర్తి గీత కార్మిక సంఘం అధ్యక్షులు మద్దెల నరసయ్య**

**సూర్యాపేట జిల్లా కమిటీ సభ్యులు ఆకుల రమేష్**

టైమ్స్ ఆఫ్ వార్త – సూర్యాపేట జిల్లా ప్రతినిధి (పోతరాజు వెంకన్న)



సూర్యాపేట జిల్లా తుంగతుర్తి మండలం వెలుగుపల్లి గ్రామానికి చెందిన గూడ వెంకన్న తండ్రి రాములు వయసు (54) సంవత్సరములు అనే గీత కార్మికుడు రోజువారీగా తాటి చెట్టు ఎక్కుతుండగా ప్రమాదవశాత్తు మోకు జారి కింద పడటంవల్ల వెన్నుపూస విరిగిపోయినది, కాలు చేతులు విరినవి అక్కడక్కడ బలంగా తగలడం వల్ల హాస్పిటల్ చికిత్స పొందినాడు. కొన్ని రోజుల నుండి ఇంటివందనే చికిత్స పొందుతూ నిన్న సాయంత్రం మృతి చెందినాడు. ఈరోజు వారి ఇంటికి పోయి వారి భౌతికాయానికి నివాళులర్పిస్తూ నిత్యం జీవనోపాయం గీత వృత్తిపై ఆధారపడి జీవిస్తూ ఈ పేదరిక కుటుంబాన్ని వెంటనే ప్రభుత్వము తక్షణ సహాయము 10 లక్షల ఎక్స్గ్రేషియా ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ కల్లు గీత కార్మిక సంఘం తుంగతుర్తి మండల అధ్యక్షులు మద్దెల నరసయ్య గౌడ్ ,కార్యదర్శి చిర్ర నరేష్,మరియు వారి కుటుంబ సభ్యులు గూడ సతీష్, లింగయ్య, మహేష్ ,పాల్గొన్నారు.

## విద్య కొందరికే ప్రత్యేక హక్కుగా మారకూడదు : రాహుల్ గాంధీ

న్యూఢిల్లీ : విద్య కొందరికే ప్రత్యేక హక్కుగా మారకూడదని లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ పేర్కొన్నారు. భారతదేశానికి దేశ గొప్ప వైవిధ్యాన్ని ప్రతిబింబించే విద్యా వ్యవస్థ అవసరమని అన్నారు. విద్య కొంతమందికే ప్రత్యేక హక్కుగా మారకూడదని, అది స్వేచ్ఛకు పునాదిగా ఉండాలని అన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో అభివృద్ధి చెందే ప్రత్యామ్నాయ తయారీ వ్యవస్థను భారత్ నిర్మించాల్సి వుందని, ముందుకు సాగేందుకు పెరూ లేదా అమెరికా భాగస్వామ్యం మార్గం కావచ్చని ఆయన ఆదివారం ఎక్స్ పోస్ట్‌లో పేర్కొన్నారు. దక్షిణ అమెరికాలోని విద్యార్థులతో సంభాషించిన వీడియోను కూడా జతచేశారు. విద్య విషయానికి వస్తే.. ఉత్సుకతతో, రాజకీయ లేదా సామాజికంగా ఎటువంటి భయం లేదా పరిమితులు లేకుండా బహిరంగంగా ఆలోచించేందుకు, ప్రశ్నలు అడిగేందుకు స్వేచ్ఛ ఉండాలని అన్నారు. స్వేచ్ఛకు విద్య పునాది అని, శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించే, విమర్శనాత్మక ఆలోచనను ప్రోత్సహించే, మన దేశ గొప్ప వైవిధ్యాన్ని ప్రతిబింబించే విద్యావ్యవస్థ భారతదేశానికి అవసరమని ఉద్ఘాటించారు.

## మానసిక ఆరోగ్య సమాజాన్ని నిర్మిద్దాం..

విజయవాడ: మానసికంగా ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి సమష్టిగా కృషిచేద్దామని.. దేశంలో ఎక్కడాలేని విధంగా కేంద్రం సహకారంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రజల మానసిక ఆరోగ్యానికి భరోసా కల్పించే వివిధ కార్యక్రమాలతో పాటు వైద్య సేవలు అందిస్తోందని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రివర్యులు సత్యకుమార్ యాదవ్ అన్నారు. ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవం సందర్భంగా శుక్రవారం నగరంలో ఇండ్లాస్ హాస్పిటల్స్ ఆధ్వర్యంలో ఇండియన్ మెడికల్ అసోసియేషన్ (ఐఎంఏ) హాలులో 'అత్యవసర పరిస్థితుల్లో మానసిక ఆరోగ్య సంరక్షణ' అంశంపై ఏర్పాటుచేసిన అవగాహన సదస్సుకు మంత్రి సత్యకుమార్ యాదవ్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. తొలుత మంత్రి, కలెక్టర్ డా. జి.లక్ష్మీశ, డా. ఇండ్ల రామసుబ్బారెడ్డి తదితరులతో కలిసి 'మెంటల్ హెల్త్ వాక్‌ను జెండా ఊపి ప్రారంభించారు. 'అత్యవసర పరిస్థితుల్లో మానసిక ఆరోగ్య సంరక్షణకు సంబంధించిన కరపత్రాన్ని ఆవిష్కరించారు. సందర్భంగా మంత్రి సత్యకుమార్ యాదవ్ మాట్లాడుతూ రోజువారీ జీవితంలో ఎదురయ్యే ఒత్తిళ్లతో ప్రజల్లో మానసిక ఆరోగ్య సమస్యలు పెరుగుతున్నాయని.. ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్‌వో) నివేదిక ప్రకారం ప్రపంచ వ్యాప్తంగా దాదాపు 97 కోట్ల మంది వివిధ రకాల మానసిక రుగ్మతలకు గురైనట్లు వెల్లడించారు. మానసిక ఆరోగ్య సమస్యల వల్ల ప్రపంచ ఆరోగ్య వ్యవస్థకు ఏటా ట్రిలియన్ డాలర్లు మేర నష్టం వాటిల్లుతోందన్నారు.

## మాక్లూర్‌లో మహాలక్ష్మి అమ్మవారికి బోనాలు

**పాడి పంటలు బాగుపడాలని గ్రామస్తుల మొక్కులు**



టైమ్స్ ఆఫ్ వార్త – మాక్లూర్

మాక్లూర్ కేంద్రంలో ఖుషి పండుగను పురస్కరించుకొని గ్రామస్తులు మహాలక్ష్మి అమ్మవారికి సంప్రదాయ బోనాలు సమర్పించారు. ముందుగా గ్రామంలోని అన్నిదేవతలకు కొబ్బరి కాయలు కొట్టి నైవేద్యాలు సమర్పించారు. ప్రతి సంవత్సరం పంటలు చేతికందే సమయాన ఈ బోనాలు నిర్వహించడం ఆనవాయితీగా కొనసాగుతోందని గ్రామ పెద్దలు తెలిపారు. ఈ సందర్భంగా ప్రతి కులానికి ఒకటి, రెండు బోనాలు ప్రత్యేకంగా సిద్ధం చేసి, రంగురంగుల పూలతో అలంకరించారు. తమ కులపెద్దల ఇళ్ల నుండి, సంఘాల నుండి బోనమెత్తుతూ ఊరేగింపుగా దేవాలయానికి చేరుకున్నారు. మహాలక్ష్మి అమ్మవారి అనుగ్రహంతో పాడి పంటలు పుష్కలంగా పండాలని, గ్రామ ప్రజలు ఆరోగ్య సుఖశాంతులతో విరాజిల్లాలని భక్తులు మొక్కులు తీర్చుకున్నారు. శివసత్తులు శివాలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రతి కులస్తులు నైవేద్యాలు సమర్పించి యాటలకు బలి ఇచ్చి మొక్కులు తీర్చుకున్నారు. బజా బజంత్రుల సవ్వడి, పోతరాజుల విన్యాసాలు కార్యక్రమానికి ఆకర్షణగా నిలిచాయి. గ్రామంలోని వీధులన్నీ లైటింగ్‌తో ముస్తాబయ్యాయి. మహిళలు, యువత, పిల్లలు అధిక సంఖ్యలో పాల్గొని పండుగను ఉత్సాహంగా జరుపుకున్నారు.





## నూతన వధూవరులకు ఆశీర్వచనాలు

టైమ్స్ ఆఫ్ వార్త – చింతకాని



మండల పరిధిలోని సీతంపేట గ్రామానికిచెందిన ఆళ్లమురహరి ,సాయమ్మ మనవరాలు పెళ్లి సందర్భంగావధూవరులకు పలువురుఆశీర్వచనాలు అందజేశారు. కార్యక్రమంలో మతికేపల్లి మార్కెట్, చైర్మన్ అంబటివెంకటేశ్వరరావు, రిటైర్డ్ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు అంబటి శాంతయ్య, మాజీ సర్పంచులుఆళ్లరవీంద్ర ,నారపోగుకొండలరావు ,గ్రామపెద్దలు సామినేని బాబురావు, ఆళ్ల పానకాలు,కాటమనేనిపుల్లయ్య,నన్నకరాము,ఆలస్యంశంకర్ ,నెల్లూరిరమేష్, కొమ్మినేని వెంకటేశ్వరరావు ,శంకర్, ఆళ్లమాధవరావు, నన్నకఅప్పారావు, అంబటిశరత్, బయన్న బాబురావు, ఆళ్ల అజయ్ కుమార్, బయన్ననారాయణ,బయన కిషోర్ తదితరులున్నారు.

# దీపావళికి బాణాసంచా కాల్చనివ్వండి

**సుప్రీంను అభ్యర్థించిన రాష్ట్రాలు**



**న్యూఢిల్లీ:** దిల్లీ ఎన్సీఆర్ పరిధిలో వాయు కాలుష్యం ప్రమాదకర స్థాయిలోనే ఉన్నందున బాణసంచా విక్రయాలను నిషేధిస్తూ సుప్రీంకోర్టు ధర్మాసనం గత ఏప్రిల్ 3న తీర్పునిచ్చింది. ఈ విషయంపై పలు రాష్ట్రాలు సర్వోన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించాయి. దీపావళి కోసం పిల్లలు ఎదురుచూస్తారని.. పర్యావరణహితమైన బాణసంచాతో వారిని పండగ చేసుకోవడానికి అనుమతించాలని న్యాయస్థానాన్ని కోరాయి. దీపావళి రోజున రాత్రి 8 నుంచి 10 వరకు రెండు గంటలపాటు పర్యావరణ హితమైన బాణసంచా కాల్చడానికి అనుమతివ్వాలని ఎన్సీఆర్ రాష్ట్రాల తరఫున సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా.. ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవాయ్, న్యాయమూర్తి జస్టిస్ కే వినోద్ చంద్రన్‌లతో కూడిన ధర్మాసనాన్ని కోరారు. కొన్ని షరతుల కింద రాష్ట్రాల్లో బాణసంచా వాడకాన్ని అనుమతించవచ్చని, జాతీయ పర్యావరణ ఇంజినీరింగ్ పరిశోధన సంస్థ ఆమోదించిన పర్యావరణహిత బాణసంచా మాత్రమే తయారు చేసి, విక్రయించేలా సూచించాలని తుషార్ మెహతా పేర్కొన్నారు. అత్యధిక పేలుడు స్వభావమున్న టపాసులు తయారు చేయకుండా రాష్ట్రాలు, దిల్లీ ప్రభుత్వం చర్యలు తీసుకుంటాయని ధర్మాసనానికి తెలియజేశారు. అదే విధంగా వ్యాపారులు అనుమతి పొందిన క్రాకర్లను మాత్రమే విక్రయించాలని.. ఫ్లిప్‌కార్ట్, అమెజాన్ మొదలైన ఏ ఇతర ఇ–కామర్స్ వెబ్‌సైట్లు కూడా బాణసంచాను ఆన్‌లైన్‌లో విక్రయించవద్దని సూచించారు. ఈ విషయంపై సర్వోన్నత న్యాయస్థానం విచారణ చేపట్టింది.